ప్రజాశక్తి

గురువారం 9 మే 2024 | 12 పేజీలు | తిరుపతి | చిత్తూరు



ఈసారి ఎన్నికల కమిషన్ కల్పించిన ఓటు చైతన్యంతో 18-19 ఏళ్ల మధ్య యువతీ యువకులు తిరుపతి జిల్లాలో 41,993 మంది కొత్తగా ఓటు హక్కు పొందారు. వీరంతా మే 13న జరగనున్న సార్వత్రిక, సాధారణ ఎన్నికల్లో తొలిసారిగా ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. కుటుంబంలో తల్లిదండ్రులు చెప్పినవారికి ఓటేస్తారా? లేక వ్యక్తిగత అభిమానంతో వేస్తారా? అనేది చూడాల్సిందే. అనుభవంతో ఓటేసే పెద్దలు, యువకులపైన మ్యానిఫెస్టోల ప్రచారం, సంక్షేమ పథకాల ప్రభావం ఏ విధంగా ఉంటుందో మరి. ఇక ఉద్యోగ ఉపాధ్యాయులపై సిపిఎస్ ప్రభావం, దీర్ఘకాలిక డిమాండ్లు పరిష్కారం కాలేదన్న ఆవేశం వారిలో ఉండే అవకాశం ఉంది. అయితే తొలిసారి ఓటేసే 18-19 ఏళ్లవారిలో వ్యక్తిగత అభిమానం, తల్లిదండ్రుల మాట కాదనలేని పరిస్థితి ఉంటుంది. ఎప్పటిలానే ప్రతి నియోజకవర్గంలోనూ మహిళా ఓటర్లే అధికంగా ఉండటం గమనార్హం. (తిరుపతి బ్యూరో)

'తొలి'సారి...

18, 19 ఏళ్ల ఓటర్లు 41,993

వీరి 'మొగ్గు' ఎటువైపో..

. తిరుపతి జిల్లాలో తాజా ఓట్ల వివరాలు

నియోజకవర్గం	మొత్తం ఓట్లు	పురుషులు	స్త్రీలు	ట్రాన్స్‌జండర్లు	18-19 మధ్య	85పైబడిన
గూడూరు	2,45,205	1,19,164	1,26,007	34	5,320	1395
సూళ్లూరుపేట	2,42,610	1,18,094	1,24,492	24	5,275	1081
వెంకటగిరి	2,43,582	1,18,888	1,24,690	4	5,539	1468
చంద్రగిరి	3,15,159	1,52,988	1,62,109	62	8,061	1255
తిరుపతి	3,02,503	1,49,846	1,52,622	35	6,420	1498
శ్రీకాళహస్తి	2,48,536	1,19,973	1,28,549	14	6,640	653
సత్యవేడు	2,15,385	1,04,377	1,10,997	11	4,898	574
మొత్తం	18,12,980	8,83,330	9,29,466	184	41,993	7,924

ఓటుహక్కు అందరూ వినియోగించుకోవాలి : ప్రవీణ్‌కుమార్

సార్వత్రిక ఎన్నికలు 2024 నేపథ్యంలో తిరుపతి జిల్లా పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల్లో ఏప్రిల్ 25 నాటికి 18,12,980 మంది ఓటర్లు ఉన్నారు. మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల పోలింగ్ రోజున అర్హులైన ప్రతి ఓటరూ తమ ఓటు హక్కును వినియోగించు కోవాలన్నారు. ఇందులో 41,993 మంది 18-19 సంవత్సరాలు కలిగిన యువ ఓటర్లు తొలిసారిగా తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారనిజిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

వీర్నమల ఎస్టీ మహిళలతో ముఖాముఖి

అత్యధిక మెజార్టీ బూత్‌ను దత్తత తీసుకుంటా..

కుప్పంలో ప్రత్యేక మ్యానిఫెస్టో అమలు రోడ్డుషోలో నారా భువనేశ్వరి హామీ

ప్రజాశక్తి - రామకుప్పం

కుప్పంలో ప్రత్యేక మ్యానిఫెస్టోను నారా చంద్రబాబునాయుడు సిఎం అయిన తరువాత అమలు చేస్తారని ఆయన సతీమణి నారా భువనేశ్వరి ఉద్ఘాటించారు. అత్యధిక మెజార్టీ తీసుకొచ్చిన పోలింగ్ బూత్ ప్రాంతాన్ని తాను దత్తత తీసుకొని మరింత అభివద్ధి చేస్తామన్నారు. నియోజకవర్గంలో లక్ష ఓట్లు లక్ష్యంగా కుప్పం నియోజకవర్గం ప్రచారంలో భాగంగా మంగళవారం విచ్చేసిన ఆమె బుధవారం బందార్లపల్లి, పల్లికుప్పం, పంద్యాల మడుగు, ననియాల, 89 పెద్దూరు, వీర్నమల, గోవిందపల్లి గ్రామ పంచాయతీల మీదుగా రోడ్ షోలు నిర్వహించారు. రామకుప్పం మండలం వీర్నమల గ్రామం ఎస్టీ మహిళలతో ముఖాముఖి నిర్వహించారు. కుప్పం ప్రజలు చంద్రబాబును గత 40 ఏళ్లుగా గెలిపిస్తూనే ఉన్నారని, తమ కుటుంబం అంతా కుప్పంకు రుణపడి ఉంటుందన్నారు. రాష్ట్ర విభజన అనంతరం ఏపీని కట్టుబట్టలతో రోడ్డున పడేస్తే, ఏపీని దేశంలోనే నంబర్ వన్ స్థానంలో నిలబెట్టేందుకు చంద్రబాబు అహర్నిశలు శ్రమించారన్నారు. చంద్రబాబు జీవితం ప్రజలకే అంకితమయ్యిందన్నారు. టిడిపి కార్యకర్తలు ఈ రాక్షస పాలనలో అనేక నిర్బంధాలు ఎదుర్కొన్నారని, పార్టీ కోసం అనేక అక్రమ కేసులు మోశారని, చంద్రబాబును అరెస్టు చేసిన సందర్భంలో 53 రోజులు మనోవేదనకు గురయ్యారన్నారు. రాష్ట్రానికి రాజధాని లేదు, యువతకు ఉద్యోగాలు లేవన్నారు. వచ్చే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించడానికి కూటమి సిద్ధంగా ఉందన్నారు. ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని తెచ్చి రాష్ట్ర ప్రజల భూములను వైసిపి

2లో

మోడీజీ...వచ్చారు..వెళ్లారు..!

నాగబాబును కలిసిన ఆరణి శ్రీనివాసులు

ప్రజాశక్తి - తిరుపతి సిటి

ప్రధాని నరేంద్రమోడీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మధ్యాహ్నం 3.20 గంటలకు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకుని, 3.33కు రాజంపేట హెలిప్యాడ్‌కు బయల్దేరి వెళ్లారు. పర్యటన ముగించుకున్న అనంతరం రాజంపేట హెలిప్యాడ్ నుంచి బయల్దేరి సాయంత్రం 5.30 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుని, 5.50కి గన్నవరం విమానాశ్రయానికి బయల్దేరి వెళ్లారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు ఘనంగా స్వాగతం, వీడ్కోలు పలికారు. ప్రధానమంత్రి నరేంద్ర మోది కలికిరి ఎన్నికల ప్రచారంలో జనసేన పార్టీ ప్రధానకార్యదర్శి నాగబాబు పాల్గొన్నారు. కలికిరి సభ అనంతరం రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న నాగబాబును తిరుపతి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు కలిశారు. ప్రచారం జరుగుతున్న తీరును నాగబాబు అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ సమీపిస్తున్నందున ఎలక్షనీరింగ్ పై ఫోకస్ పెట్టాలని నాగబాబు ఆరణికి సూచించారు.



రేణిగుంట విమానాశ్రయంలో నాగబాబును కలిసిన ఆరణి

డెయిరీ వల్ల నష్టపోయుంటే ఓటేయొద్దు

● చంద్రబాబు కంటే అధికంగానే పాలధర ఇచ్చాం ● వైసిపి ఎంపి అభ్యర్థి మిథున్‌రెడ్డి

ప్రజాశక్తి - పుంగనూరు

పుంగనూరు నియోజకవర్గంలో శివశక్తి పాల డెయిరీ వల్ల రైతులకు ఎవరికైనా నష్టం జరిగి ఉంటే తమకు ఓట్లు వేయొద్దని రాజంపేట ఎంపి అభ్యర్థి పీవీ మిథున్ రెడ్డి అన్నారు. చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా చేసిన ఆరోపణలపై ముడా చైర్మన్ ఎన్ వెంకట్ రెడ్డి యాదవ్ ఇంటిలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించి ఇద్దరు మాజీ సీఎం ల పై మండిపడ్డారు. ప్రజలు ఆశీస్సులతో పుంగనూరు నియోజకవర్గంలో పలు అభివద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. చంద్రబాబు నాయుడు, కిరణ్ కుమార్ రెడ్డి ఇద్దరూ ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రులుగా పని చేశారని, ఏ రోజూ పుంగనూరు నియోజకవర్గాన్ని పట్టించుకోలేదని ఆరోపించారు. ఈరోజు పుంగనూరు కొచ్చి ప్రజలను మోసం చేసేందుకు కల్లబొల్లి మాటలు చెబుతున్నారని అన్నారు. ఆ మాటలను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు. శివశక్తి డైరీ ఏడాదికి 30 కోట్ల రూపాయలు మాత్రమే టర్నోవర్ జరుగుతుందని, నియోజకవర్గంలో మూడు మండలాల్లో మాత్రమే పాల సేకరణ జరుగుతుందన్నారు. అయితే హెరిటేజ్ పాల డెయిరీ నియోజకవర్గంలో ఆరు మండలాల నుంచి పాల సేకరణ చేస్తున్నారని, వారు రైతులకు లీటరు పాలకు అతి తక్కువ ధరలు ఇస్తున్నారని



మీడియాతో పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి

2లో

ప్రలోభాలకు మేము లొంగం: రాజారెడ్డి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

కూటమి జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు ప్రలోభాలకు తాము లొంగే ప్రసక్తే లేదని వైఎస్ఆర్టీయూసి జోనల్ ఇంచార్జి ఎన్.రాజారెడ్డి స్పష్టం చేశారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం ఆయన మాట్లాడారు. చిత్తూరు నుండి వచ్చి ప్రశాంతంగా ఉన్న తిరుపతి వాతావరణన్ని రౌడీ సంస్కృతితో కలుషితం చేస్తున్నారన్నారు. వైసిపి నాయకులను ప్రలోభాలకు గురి చేస్తూ ఓటు బ్యాంకు ను పెంచుకోవడానికి కుట్ర ప్రయత్నాలు చేస్తున్నారని, తనను కూడా ఫోన్ చేసి ప్రలోభ పెట్టారని ఆరోపించారు. ఇటువంటి ప్రయత్నాలకు ఏనాడూ తలొగ్గలేదని, భూమన సైన్యం అభినయ రెడ్డి గెలుపు కోసం పనిచేస్తామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో షేక్ మహమ్మద్ రఫీ, తిరుమలరెడ్డి, చంద్రశేఖర్, వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

దత్తత తీసుకుంటా..

దోచుకుంటోందన్నారు. మన భూములు లాక్కోడానికి ఈ ప్రభుత్వానికి ఏం అధికారం ఉందని ప్రశ్నించారు. వైసిపి హయాంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. చంద్రబాబుపాలనలో నిందితులకు శిక్షలంటే భయపడి ఆత్మహత్యలు చేసుకునేవారని, వైసిపి హయాంలో నిందితులను పాలకులే కాపాడుతున్నారన్నారు. మీ సొమ్ము తినే దొంగ నాయకులు కావాలా? మీకు సంపదను తెచ్చి పెట్టే నాయకులు కావాలో? తేల్చుకోవాలన్నారు. నందమూరి రామకృష్ణ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో గెలుపు టిడిపిదేనని, చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. ఇబ్బందులు పెట్టిన దుర్మార్గపు ప్రభుత్వంపై కక్ష తీర్చుకునే తరుణం ఆసన్నమయ్యిందన్నారు. కుప్పం నియోజకవర్గ సమన్వయకర్త పిఎస్ మునిరత్నం ఆధ్వర్యంలో కుప్పం ప్రజలు భువనేశ్వరికి ఘనంగా స్వాగతం పలికారు. రామకుప్పం మండల అధ్యక్షులు ఆనంద్‌రెడ్డి పాల్గొన్నారు. ఆమె వెంట ఎంఎల్‌సి కంచర్ల శ్రీకాంత్, సమన్వయ కమిటీ సభ్యులు డాక్టర్ సురేష్‌బాబు, మాజీ ఎంఎల్‌సి గౌనివారి శ్రీనివాసులు, చంద్రబాబు పిఎ మనోహర్, రాష్ట్ర నేతలు మునస్వామి, నారాయణాచారి పాల్గొన్నారు.

టిడిపిలోకి చేరికలు

మండలంలోని పులిమడుగు తాండలో వైసీపీకి చెందిన పది కుటుంబాలు నారా భువనేశ్వరి సమక్షంలో టిడిపిలో చేరారు. బుధవారం రామకుప్పం పర్యటనలో పులిమడుగు తండాలో వైసిపి శ్రేణులకు నారా భువనేశ్వరి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కుప్పం అభివద్ధికి చంద్రబాబు ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నారని త్వరలోనే అధికారంతో మరింత అభివద్ధి జరుగుతుందన్నారు. పులిమడుగు తండా ప్రజల కోరిక మేరకు ఓం శక్తి దేవాలయాన్ని అధికారంలోకి వచ్చాక చంద్రబాబు నిర్మిస్తారని హామీ ఇచ్చారు.

నారా భువనేశ్వరి రోడ్డుషో

డెయిరీ వల్ల నష్టపోయుంటే ఓటేయొద్దు

ఆరోపించారు. వీటన్నింటికీ ఆధారాలతో సహా తమ వద్ద ఉన్నాయని, అవసరమైతే చూపిస్తామన్నారు. పల్ప్ ఫ్యాక్టరీ మామిడికాయలు సేకరణ నియోజకవర్గంలో సాగు తక్కువగా ఉన్నందున ఇతర ప్రాంతాల నుంచి తెప్పించుకుంటున్నమని, రైతులకు ఎవరికీ తక్కువ ధరలు ఇవ్వటం లేదని, అందరికన్నా అధిక ధరలు చెల్లిస్తున్నామని చెప్పారు. దౌర్జన్యాలు, రౌడీయిజంతో ఎన్నికలు జరిపిస్తున్నారని ఆరోపణ చేయడాన్ని తాము ఖండిస్తున్నామన్నారు. మూడుసార్లు నియోజకవర్గ ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించారని, నాలుగోసారీ ఆశీర్వదించాలని, ఈసారి 40వేల మెజార్టీ ఖచ్చితంగా వచ్చి తీరుతుందన్నారు. జూన్ 4న నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి హైదరాబాద్ టికెట్ బుక్‌చేసుకుని వెళ్లాల్సి ఉంటుందన్నారు. విలేకరుల సమావేశంలో స్టేట్ ఫోక్ కల్చరల్ చైర్మన్ కొండవీటి నాగభూషణం, ఎంపీపీ అక్కిసాని భాస్కర్ రెడ్డి, బోయకొండ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ నాగరాజు రెడ్డి, ఏఎంసీ చైర్మన్ అమర్నాథ్ రెడ్డి, కొత్తపల్లి చెంగారెడ్డి, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Format C-1
(For candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgment dated 25th September,2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **Vadingadu Munaswamy Thomas**
S/o V.Prakasam,4-40,Near CSI Church
Allagunta ,Annur Post,
Karvetinagarm Mandal,Chittoor Dist,A.P

Nameof political party : **Telugu Desam Party**

Name of Election : **Andhra Pradesh Legilative Assembly General Elections**

*Name of Constituency : **171-Gangadara Nellore Assembly Constituency(SC)**

I,**Vadingadu Munaswamy Thomas** candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

A. Pending Criminal cases

S. No	Name of the Court	Case No and Date	Status of the Case(s)	Section (s) of acts concerned and brief Description of offences
1	Mahila Court Chennai,	FIR No.1418/ 2017 K-1 Sembium Police Station, S.C.No.97 of 2019.15.10.2017	Investigation Pending.	Section 341, 324, 307, 109 I.P.C Allegation with respect to Attempt of murder
2	City Civil Court, Sessions Judge, Magalir, Neethimandram	FIR No.1420/ 2017 K-1 Sembium Police Station, Chennai 06.10.2017	Investigation Pending.	Section 341, 294(b), 336, 392, 397, 506 (2) IPC Allegation with respect to Criminal intimidation.
3	Mahila Court Chennai,	FIR. 1561 of 2017, K-1 Sembium Police Station. 01.11.2017	Investigation Pending.	Section 341, 294(b), 336, 392, 397, 506 (2) IPC Allegation with respect to Criminal intimidation.
4	V Metropolitan Magistrate Court, Egmore, Chennai	FIR No. 454 of 2018 K-8 Arumbakam. 26.09.2018	Investigation Pending.	Section 354C, 354D, 506 (i) IPC Allegation with respect to outrage of modesty.
5	Magistrate Court, Puttur.	FIR No.74/ 2023 Karvet Nagar Police, Station, Chittoor Dis-trict. 07.04.2023	Closed	151 Cr.P.C. To prevent the commission of cognizable offence.
6	Addl Junior Civil Judge Court cum Magistrate Court, Tirupati	Crime No. 325/2019 East Police Station, Tirupati	Investigation Pending.	Section 420 IPC

B. Details about cases of conviction for criminal offences

S. No	Name of Court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	**Maximum Punishment Imposed**
1	Not Applicable	Not Applicable	Not Applicable

Sd/- VADINGADU MUNASWAMY THOMAS,MLA Contesting Candidate
171- Gangadara Nellore Assembly Constituency(SC)

భావితరాల భవిష్యత్ బాగుండాలంటే..

టిడిపికి ఓటేయండి: నెలవల

ప్రజాశక్తి-ఓజిలి: భావితరాల భవిష్యత్తు బాగుండాలంటే టిడిపి అధికారంలోకి రావాలని సూళ్ళూరుపేట ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ నెలవల విజయ్ శ్రీ ఓటర్లను అభ్యర్థించారు. మండల పరిధిలోని టిడిపి నాయకులు గున్నం రెడ్డి మధుసూదన్ రెడ్డి, ఎద్దుల ధనంజయ రెడ్డి, సుబ్రహ్మణ్యం రాజు, సుధాకర్ రెడ్డి, ఎల్ల సుధాకర్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ఐదేళ్ల పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని విమర్శించారు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఉమ్మడి తెలుగుదేశం, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. రానున్న ఎన్నికలలో సూళ్లూరుపేట టిడిపి అభ్యర్థి డాక్టర్ విజయశ్రీని, తిరుపతి బిజెపి ఎంపీ అభ్యర్థి డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావుకు ఓట్లు వేసి గెలిపించాలని వారు కోరారు. తనకు ఓట్లు వేసి గెలిపిస్తే నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని నెలవల విజయశ్రీ తెలిపారు. కార్యక్రమంలో నాయకులు విజయ్ కుమార్ నాయుడు, శ్రీనివాసరెడ్డి, నిరంజన్, గోపాల్ రెడ్డి, 786 రఫీ, వరప్రసాద్ నాయుడు, రవీందర్ రెడ్డి, నాగయ్య, మైలారి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడి మృతి

ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం: గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. ఎస్ఆర్ పురం మండలంలోని కొటార్లపల్లి స్మార్ట్ డివీ చిత్తూరు–పుత్తూరు జాతీయ రహదారిపై మంగళవారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. కార్వేటినగరం గ్రామానికి చెందిన మునిరత్నం కుమారుడు వెంకటేష్ (21) ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా ఎదురుగా వస్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో వెంకటేష్ మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎస్ఆర్ పురం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజకుల్లాయప్ప తెలిపారు. ఇతనికి భార్య భవ్య మూడేళ్ల కుమారుడు ఉన్నారు. ఆ ఇంటికి పెద్దదిక్కు కోల్పోవడంతో ఆ గ్రామం శోకసముద్రంలో మునిగింది. ఈ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుకుంటున్నారు.

అక్రమ మద్యం సీజ్

- ఇద్దరి అరెస్ట్

ప్రజాశక్తి-రామచంద్రాపురం: అక్రమంగా మద్యం తరలిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఈబీ ఎస్ఐ రమణరాజు తెలిపారు. ఆయన వివరాల మేరకు.. రామచంద్రాపురం మండలంలో మంగళవారం రాత్రి వేలాయుధం నగర్ వద్ద తిరుపతికి చెందిన ఫ్లయింగ్ స్క్వాడ్ నిర్వహించిన సోదాల్లో భారీగా మద్యం పట్టుబడిందని తెలిపారు. ఓ కారులో 55మద్యం బాటిళ్లు తీసుకొస్తుండగా అధికారులు గుర్తించి సీజ్ చేశారన్నారు. నిందితులు సాయిప్రసాద్, లోకనాథరెడ్డిలను అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేసి పుత్తూరు కోర్టులో హాజరుపరిచినట్లు వెల్లడించారు.

ప్రకటన

మద్యం అక్రమ రవాణా వాహనములు జప్తు:

చిత్తూరు అర్బన్ SEB స్టేషన్‌లో Cr.No.127/2018 కేసులోని Honda Activa 5G without Registration Number, Cr.No.106/2020 కేసులోని Honda Activa 5G bearing Reg.No.PY01, CG 2419, Cr.No.166/2020 కేసులోని మొదటి వాహనము Bajaj Pulsar without Registration Number. రెండవ వాహనము TVS Streak bearing Reg.No.AP03, BB 3321, Cr.No.49/2021 కేసులోని Hyundai Santro Car bearing Reg.No.TN09 Ac 0843 మరియు Cr.No.325/2021 కేసులోని Honda Car bearing Reg.No.KA03 MN 4554 పట్టుబడిన వాహనములకు సంబందించి ఇప్పటివరకు తమ వాహనములుగా పేర్కొంటూ ఎవరు ముందుకు రాలేదు. సదరు వాహనములకు సంబంధించిన యజమానులు 07 రోజులలోపు తమ యాజమాన్య హక్కులకు సంబందించిన పత్రములను చిత్తూరు అర్బన్.... స్టేషన్ నందు చూపించి వాహనములను చట్ట ప్రకారం తీసుకొని వెళ్ళవచ్చును. లేని పక్షములో సదరు వాహనములను చట్ట ప్రకారం SEB అధికారులు జప్తు చేసుకోవడం జరుగుతుంది అని తెలియజేయదమైనది.

Enforcement Inspector,
Special Enforcement Bureau,
Chittoor Urban Station

డాక్యుమెంట్ పోయినది

వెంకటగిరి, తేది. 24.04.2024న నగరం మునిరామయ్య అను నేను నాకు చెందిన రిజిస్టార్ డాక్యుమెంటు నెం. 363/2002 ఒరిజనల్ పత్రాలు పోయినవి. నేను వెంకటగిరి నుండి నాయుడుపేట పోవుటకు వెంకటగిరిలో పాతబస్టాండ్‌లో బస్సు ఎక్కు సమయంలో నా ఒరిజినల్ డాక్యుమెంటు పోయినది. ఈ డాక్యుమెంట్ ఎవరికైన దొరికితే ఈ సెల్ నెంబరుకు 8978239161 ఫోన్ చేయగలరని విజ్ఞప్తి చేస్తున్నాను.

ముగిసిన పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ

- ఓటు హక్కు వినియోగించుకున్న 2480మంది ఉద్యోగులు

ప్రజాశక్తి-గూడూరు టౌన్: సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా పోలింగ్ విధులకు హాజరయ్యే ఉద్యోగులకు సంబందించి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. గూడూరులోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లో 2480మంది ఉద్యోగులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. అక్కడ ఎలాంటి ప్రచారాలు జరగకుండా ఉండేలా పోలీసులు చర్యలు తీసుకున్నారు. ఓటు వేసే ఉద్యోగుల వివరాలు పరిశీలించిన తరువాతే వారిని కేంద్రానికి అనుమతించారు.

వెంకటగిరిలో నేడు నేదురుమల్లి వర్ధంతి సభ

ప్రజాశక్తి-వెంకటగిరి: వెంకటగిరిలో గురువారం ఉదయం 8గంటలకు మాజీ ముఖ్య మంత్రి నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా వెంకటగిరిలోని నేదురుమల్లి నివాసంలో వర్ధంతి కార్యక్రమం ఏర్పాటు చేశారు. కావున ఈ కార్యక్రమానికి అభిమానులు రావలసిందిగా రామ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో కోరారు.

ఐటీఐలో ప్రవేశాలకు దరఖాస్తులు

ప్రజాశక్తి-శాంతిపురం: మండలంలోని తుమ్మిసి ప్రభుత్వ ఐటిఐలో ప్రవేశాల కొరకు ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ జి.నగేష్ తెలిపారు. పదవ తరగతి పాస్, ఫెయిల్ అయిన విద్యార్థులు వివిధ కోర్సులకు iti.ap.gov.in అనే వెబ్‌సైట్‌లో జూన్ 10వ తారీకు సాయంత్రం 5 గంటల లోపు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులందరూ దరఖాస్తు ఫారం, ఒరిజినల్ సర్టిఫికెట్లతో ప్రభుత్వ ఐటిఐ శాంతిపురం నందు సర్టిఫికెట్ వెరిఫికేషన్ జూన్ 10లోపు వెరిఫికేషన్ చేసుకోవాలని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులందరూ జూన్ 26వ తేదీలలో మెరిట్ ఆధారంగా ప్రభుత్వ ఐటిఐ చిత్తూర్‌లో కౌన్సిలింగ్‌కు హాజరుకావాలని తెలిపారు. దరఖాస్తు చేసుకోదలిచిన వారు ఆన్లైన్ ద్వారా గాని మీసేవ కేంద్రాల్లో గాని నమోదు చేసుకోవాలని సూచించారు.

వలంటీర్లు రాజీనామా

ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం: ముద్దికుప్పం సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న 5మంది వలంటీర్లు వ్యక్తిగత కారణాలతో తమ పోస్టులకు రాజీనామా చేశారు. బుధవారం మధ్యాహ్నం ఎంపీడీవో మోహన మురళికి స్వచ్ఛందంగా రాజీనామా పత్రాలను సమర్పించారు. సురేష్, విజయ్, రెడ్డప్ప, ఆనంద రాజ్, రామ్మూర్తి కోరిక మేరకు వారి రాజీనామాలను ఆమోదించినట్లు ఉత్తర్వులు జారీ చేశారు.

టీడీపీ ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని గాజులపెల్లూరు పంచాయతీలో టీడీపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సత్యవేడు ఎమ్మెల్యేగా కోనేటి ఆదిమూలంని గెలిపించాలని కోరారు. గడపగడపకు వెళ్లి కరపత్రాలు అందజేసి సైకిల్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు మనోహర్ నాయుడు, రమణయ్య యాదవ్, రవీంద్ర నాయుడు, విజయ్ కుమార్, సత్యనారాయణ, మునిసుబ్బయ్య, మునేయ్య, రమేష్, గణేష్, చెంగలరాయలు తదితరులు పాల్గొన్నారు.

Format C-1

(for the candidate to publish in the Newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgement dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP(Civil) No 536 of 2011 (Public Interest Foundation & others Vs. Union of India & Anr.)

Name and address of the Candidate - **CHEVIREDDY MOHITH REDDY, Old D. No. 1-04, New Door No. 1-32, Thummalagunta Village & Post, Tirupati Rural Mandal, Tirupati District, Andhra Pradesh - 517502**

Name of Political Party : **YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY (YSRCP)**

Name of the Election: **GENERAL ELECTIONS TO THE LEGISLATIVE ASSEMBLY ANDHRA PRADESH STATE 2024**

Name of the Constituency: **166- CHANDRAGIRI ASSEMBLY CONSTITUENCY**

Sl. No	Name of the Court	Case No & Dated	Status of Case(s)	Section(s) of Acts concerned and brief description off offence(s)
1	Principal Junior Civil Judge Court, Tirupati	FIR No.189 /2023 of Chandra giri P.S., Dated: 06.08.2023	Investigation Pending	Under Section 341283 R/w 34 IPC. The case is registered against me and others on the basis of report given by M. Purushotham Naidu HC., 723/TPT. It is alleged that I along with others had gone a rally near Chandragiri Clock Tower with black flags without raising any slogans without obtaining necessary permissions and gathered a crowd and caused inconvenience to the vehicular traffic.

(Sd/- CHEVIREDDY MOHITH REDDY)
166- CHANDRAGIRI ASSEMBLY CONSTITUENCY

తిరుపతి గంగమ్మ జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

మే 14 నుంచి 22 వ తేదీ వరకు జరిగే శ్రీ తాతయ్య గుంట గంగమ్మ జాతర కు సంబంధించి సంబంధిత శాఖల విభాగాలు సమన్వయంతో ప్రణాళిక బద్ధంగా ఏర్పాట్ల ను చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు తిరుపతి మున్సిపల్ కమిషనర్ అదితి సింగ్, డిఆర్ఓ పెంచల్ కిషోర్ సంబంధిత శాఖల అధికారులతో కలిసి తిరుపతి శ్రీ తాతయ్యగుంట గంగమ్మ తల్లి జాతర ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు జీ ఓ నంబర్ 9 మేరకు శ్రీ తాతయ్య గుంట గంగమ్మ జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించిన నేపథ్యంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనే అవకాశం ఉందని, దానికి అనుగుణంగా రద్దీ దష్ట్యా సంబంధిత శాఖలు సమన్వయంతో అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జాతర సందర్భంగా శానిటేషన్ నిర్వహణ పై ప్రత్యేక దష్టి పెట్టాలన్నారు. క్యూ లైన్ నియంత్రణ, కంట్రోల్ రూం ఏర్పాటుతో పర్యవేక్షణ, పార్కింగ్, సాంస్కతిక కార్యక్రమాల నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ, పోలీస్ బందోబస్తు, మెడికల్ క్యాంపు లు ఏర్పాటు, అంబులెన్స్ లు అందుబాటులో ఉంచడం, తాగు నీరు, విద్యుత్తు సరఫరా లో అంతరాయం లేకుండా చూడాలని, ఫైర్ సేఫ్టీ, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ అనౌన్స్మెంట్, రవాణా సౌకర్యం తదితర అంశాలపై ప్రణాళికలు బద్ధంగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. జాతర మహోత్సవం వివరాలు...మే 14న మంగళవారం చాటింపు,15 వ తేదీ బుధవారం బైరాగి వేషం, 16న గురువారం బండ వేషం, 17 వ తేది శుక్రవారం తోటి వేషం, 18 వ తేది శనివారం దొర

వేషం, 19 వ తేదీ ఆదివారం మాతంగి వేషం, 20 వ తేది సోమవారం సున్నపు కుండలు, 21 వ తేది మంగళవారం గంగమ్మ జాతర సప్పరం, మే22 వ తేది బుధవారం విశ్వరూప దర్శనం ఉంటుందని, జాతర నాడు సుమారు రెండు లక్షల మందికి పైగా భక్తులు వచ్చే అవకాశం ఉందని అందుకు తగినట్లు ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి మునిసిపల్ కమిషనర్ అదితి సింగ్, డిఆర్ఓ పెంచల్ కిషోర్, దేవదాయ శాఖ మల్టీజోన్-2 రీజనల్ జాయింట్ కమిషనర్ ఎండోమెంట్స్ ఎన్ వి ఎస్ఎన్ మూర్తి, తాతయ్యగుంట గంగమ్మ తల్లి ఈఓ మమత పాల్గొన్నారు.

ఎంసిబి ట్రిప్ అయ్యే వీధి దీపాలు వెలగలేదు : ఎస్ఇ

ప్రజాశక్తి - తిరుపతి సిటి

తిరుపతి పట్టణ పరిధిలోని మంగళం రోడ్డులో వీధి దీపాల నిర్వహణ బాధ్యత మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వుంటుందని, ఎంసిబి ట్రిప్ అయిన కారణంగా వీధి దీపాలు కొంత సమయంపాటు వెలగలేదని ఎపిఎస్ పిడిసిఎల్ తిరుపతి సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ యం. కష్ణా రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తిరుపతి పట్టణ పరిధిలో మంగళవారం రాత్రి రోడ్ షోను నిర్వహిస్తున్న సమయంలో వీధి దీపాలకు విద్యుత్ సరఫరాను నిలిపివేసినట్లు వివిధ దిన పత్రికల్లో ప్రచురితమైన కథనాలపై ఆయన స్పందిస్తూ లీలామహల్ ప్రాంతంలో వీధి దీపాల కోసం మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఎంసిబి ట్రిప్ అవడంతో వీధి దీపాలు కొంత సమయంపాటు వెలగలేదని తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు వెంటనే సమస్యను గుర్తించి వీధి దీపాలను ఆన్ చేశారని, లీలామహల్ మినహా రోడ్ షో కొనసాగిన మిగిలిన ప్రాంతాల్లో వీధి దీపాలు వెలుగుతూ వున్నాయని వివరించారు. రోడ్ షో నిర్వహణ సమయంలో విద్యుత్ శాఖ నుంచి విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేదని తెలిపారు. విద్యుత్ సమస్యలపై వినియోగదారులు టోల్ ఫ్రీ నంబరు: 1912కు కాల్ చేసి, విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించుకోవచ్చని సూచించారు.

బీసీల అభ్యున్నతి టిడిపితో సాధ్యం: శ్రీనివాసులు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీల అభ్యున్నతి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని, మే 13న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ప్రజలు మద్దతుగా నిలవాలని టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎన్. శ్రీనివాసులు యాదవ్ విజ్ఞప్తి చేశారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రగిరి నియోజకవర్గంలో పులివర్తి నానిని అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. టిడిపి తిరుపతి రూరల్ మండలం మహిళా అధ్యక్షురాలు రామంజేరి మహేశ్వరి మాట్లాడుతూ దేశ ప్రజల ఉమ్మడి మేనిఫెస్టోని జనసేన, టిడిపి తీసుకొచ్చాయన్నారు. బీసీలకు పెద్దపీట వేస్తున్నామని కార్పొరేషన్లు ఏర్పాటు చేసి నిధులు, విధులు, కార్యాలయాలు కూడా కేటాయించలేదన్నారు. గతంలో ఆదరణ పథకం పేరుతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీలకు న్యాయం జరిగిందన్నారు. మద్యం ధరలు పెంచి ఆడవాళ్ళ పుస్తెలు తెగిపోయేలా నాసిరకం మద్యాన్ని సరఫరా చేస్తున్నారని ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. భావితరాల యువతను గంజాయి, డ్రగ్స్ కు బానిసలుగా చేసి వారి జీవితాలను పాడు చేశారని ఆరోపించారు. చంద్రగిరి బీసీ సెల్ ఉపాధ్యక్షులు సుబ్బు యాదవ్, మునిరత్నం రెడ్డి, మునికష్ణారెడ్డి, తిరుమల నగర్ పంచాయతీ అధ్యక్షులు గోవిందరాజులు, సుధాకర్ పాల్గొన్నారు.

కక్షసాధింపుల్లో భాగంగా మేస్త్రిని తొలగింపు

వెంకటగిరి కంపోస్ట్ యార్డ్ అస్తవ్యస్తం

ప్రజాశక్తి - వెంకటగిరి

వెంకటగిరి గ్రూపుల రాజకీయం కంపోస్టుయార్డుపై తీవ్ర ప్రభావం చూపింది. పారిశుధ్యంపై కమిషనర్ పర్యవేక్షణ లేకపోవడంతో అస్తవ్యస్తంగా ఉంది. శానిటరీ ఇన్స్పెక్టర్ చెప్పిందే వేదం అన్నట్లుగా ఆమోదముద్ర వేస్తున్నారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ గైడ్లెన్స్ ప్రకారం కంపోస్టు యార్డు అభివృద్ధిలో భాగంగా ట్రాక్టర్లు, లారీలు వచ్చినపుడు పర్యవేక్షణ కోసం ఓ మేస్త్రిని కేటాయించాల్సి ఉంది. అయితే ఆ మేస్త్రిని శానిటరీ ఇన్స్పెక్టర్ గతంలో కులం పేరుతో తిట్టారన్న ఆరోపణలతో ఆ మేస్త్రి కేసు పెట్టారు. మేస్త్రిపై కక్షసాధింపు చర్యల్లో భాగంగా కంపోస్టు యార్డుకి మేస్త్రి అవసరం లేదని చెప్పి అతనిని నిలుపుదల చేశారు. అప్పటినుంచి కంపోస్టుయార్డు పరిస్థితి అస్తవ్యస్థంగా కంపుకొడుతోంది. ఆవులు, ఇతర జంతువులు ప్రవేశించి తగరం కాగితాలు ఏవంటే అవి తిని అనారోగ్యం పాలవుతున్నాయి. మేస్త్రి లేకపోవడం వల్లనే వాహనాలపై పర్యవేక్షణ లేదని, జంతువులు సైతం ఇష్టారాజ్యంగా ప్రవేశిస్తున్నాయన్న విమర్శలు లేకపోలేదు. మేస్త్రి లేకపోతే ఈ పనులన్నీ ఎవరు చేస్తారనేది కమిషనర్ చెప్పాలంటూ సిబ్బంది మండిపడుతున్నారు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని కమిషనర్ను ఆదేశించి మేస్త్రిని మళ్లీ విధుల్లోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని సిఐటియు డిమాండ్ చేస్తోంది. గత పదేళ్లుగా ఇక్కడే తిష్ట వేసుకున్న శానిటరీ ఇన్స్పెక్టర్ను బదిలీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా ఏర్పాట్లు : అదితిసింగ్

తిరుపతి టౌన్ : నగరంలో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు, జాగ్రత్తలు తీసుకుంటున్నామని తిరుపతి నియోజకవర్గం ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ ఐఎఎస్ తెలిపారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ మే 13 న జరిగే పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు, జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గంలో మంగళవారం వరకు ఎన్నికల డ్యూటి ఓటర్లు 3545 మంది, ఎమర్జెన్సీ సర్వీసుల ఓటర్లు 99 మంది పోస్టల్ బ్యాలెట్ ను, 84 మంది ఇంటి వద్దనే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారన్నారు. పోలింగ్ కేంద్రాల్లో షామియానాలు, తాగునీరు, లైటింగ్, ర్యాంపులు, వీలు చైర్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

Format C-1

Declaration about Criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011(Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate: **Yathati Ramesh Babu S/o. of Y.S.Raju, D.No.13-53/1/10, Flat No.G10, Block-A, SVLN Residency-2, Sujatha Nagar, Pendurthi, Visakjapatanam, Andhra Pradesh -** 530 051.

Name of the political party: **INDEPENDENT**

(Independent candidates should write "independent" here)

Name of Election : **ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY**

*Name of constituency : **169 Satyavedu (SC) Assembly Constituencies.**

I, **Yathati Ramesh Babu** (name of the candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

S.No.	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1.	The Hon'ble III Additional Sessions Judge at Karimnagar	Case.No. & Dated FIR No. 202/2023 of Kalvasrirampur Police, Ramagundam, Telangana	Pending	Under Section 3 (1) @ (S) Sc/St POA Act, Under Section 290, 323, 506 R/W 34 IPC Under section 156 (3) CR.P.C.
2.	The Hon'ble Additional Metropolitan Magistrate cum Additional Junior Civil Judge at L.B. Nagar	F.I.R. NO. 896/ 2023 of L.B.Nagar Police Rachakonda, Telangana	Pending	Under Section 406, 420, 506 R/ W 34 of

(B) Details about cases of conviction for criminal offences

S.No.	Name of Court & date(s) of order(s)	Description of office(s) & punishment imposed	Maximum Punishment Imposed
NOT APPLICABLE			

Yathati Ramesh Babu, Son of Y.S.Raju D.No.13-53/1/10, Flat No.G10, Block-A, SVLN Residency-2, Sujatha Nagar, Pendurthi, Visakjapatanam, Andhra Pradesh - 530 051.

169 Satyavedu (SC) Assembly Constituencies.

నేడూ

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌కు అవకాశం

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.షన్మోహన్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: భారత ఎన్నికల సంఘం ఉత్తర్వుల మేరకు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో ఈ నెల 9వ తేది గురువారం కూడా ఫెసిలిటేషన్ కేంద్రాలు పని చేస్తాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. షన్మోహన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంకా పోస్టల్ బ్యాలెటు ఓటు వినియోగించుకోని వారు ఆర్వో కార్యాలయాల్లోని ఫెసిలిటేషన్ సెంటర్లలో పోస్టల్ బ్యాలెటు ద్వారా ఓటు హక్కును వినియోగించు కోవచ్చునని తెలిపారు.

చిత్తూరు అర్బన్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో 172-చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్నికల విధులు కేటాయించబడిన ప్రభుత్వ ఉద్యోగులు అందరూ తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించు కొనుటకు ఈనెల 9వ తేదీ గురువారం కూడా మరో అవకాశం కల్పించినట్లు జేసీ శ్రీనివాసులు ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9గం.ల నుండి సా.6 గం.ల వరకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యంను వినియోగించు కోవచ్చునని, ఎన్నికల విధులు నిర్వర్తించే పిఒ, ఏపిఒలు, ఒపిఒలు, బిఎల్వోలు, పోలీసులు ఉద్యోగులు తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకోవాలని సూచించారు.

ఐటిఐ కోర్సులకు దరఖాస్తులు

ప్రజాశక్తి-వెంకటగిరి: స్థానిక ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ (ఐ.టి.ఐ) వెంకటగిరిలో 2024-25 సంవత్సరానికి మొదటి విడత ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ యస్.ఉమారాణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎలక్ట్రిషియన్, ఫిట్టర్, మెషినిస్ట్, మెకానిక్ డిజల్, రిఫ్రిజరేషన్ అండ్ ఎయిర్ కండిషనింగ్ టెక్నిషియన్, టర్నర్, డ్రాఫ్ట్ మెన్ సివిల్, వైర్ మెన్, వెల్డర్ ట్రేడ్స్‌లో చేరుటకు ఆసక్తి, అర్హత గల బాలురు, బాలికలు iti.ap.gov.inలో ఆన్ లైన్‌లో నమోదు చేసుకొవాలని తెలిపారు. ఈ ట్రేడ్స్‌లో చేరుటకు పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని పేర్కొన్నారు. ఒక సంవత్సరం కోర్సుకు పదవ తరగతి ఫెయిల్ అయిన వారు సైతం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

ఎన్నికల ప్రచారానికి అనుమతి అవసరం

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రచారాలకు అనుమతి తీసుకోవాలని బైరెడ్డిపల్లి ఎస్ఐ కృష్ణయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇక 4రోజులు మాత్రమే ఎన్నికల ప్రచారంకు సమయం ఉందని తెలిపారు. ముందస్తు సమాచారం అందించాకే ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. శాంతి భద్రతల దృష్ట్యా పోలీసులకు సహకరించాలన్నారు. ప్రచార సమయంలో ప్రధాన పార్టీల అభ్యర్థులు ఎదురుపడినప్పుడు గొడవలు, కవ్వింపులు జరిగే అవకాశం ఉన్నందున ముందస్తు సమాచారం ఇస్తే అక్కడ పోలీసుల చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. ఆయా పార్టీల నాయకులు పోలీసులకు సహకరించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహించేందుకు కృషి చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఎస్ఐ సెల్ నెంబర్ 9440900696కు సంప్రదించాలన్నారు.

పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోండి: ఆర్వో

ప్రజాశక్తి-వెంకటగిరి: ఎన్నికల విధులు కేటాయించబడి ఇప్పటి వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటు వినియోగించుకోని వారు వెంకటగిరిలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్ వద్ద ఓటు వినియోగించుకోవాలని ఆర్వో తెలిపారు. గురువారం సాయంత్రం 5గంటల వరకు అవకాశం ఉందన్నారు.

చేనేతలకు అండగా జగనన్న ప్రభుత్వం: విజయలక్ష్మి

ప్రజాశక్తి-వెంకటగిరి: నవరత్నాల పథకాల్లో అగ్రభాగం అందిస్తు సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేనేత కార్మికులకు అండగా నిలిచిందని రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ జింకా విజయలక్ష్మి తెలిపారు. స్థానిక ఆరో వార్డు ఎన్టీఆర్ కాలనీలో బుధవారం ఆమె వెంకటగిరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేతన్న నేస్తం పథకం ద్వారా ఇప్పటివరకు ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా చేనేత కార్మికులను ఆదుకున్నారని తెలిపారు. నేత కార్మికులు ఫ్యాన్ గుర్తుకి ఓటు వేసి వైసీపీ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో నెల్లూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ దొంతు శారద, బాలకృష్ణ, కౌన్సిలర్ మాడ జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.

జనసేనలో చేరిన బిల్డర్ ఈశ్వర ప్రసాద్

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: చెన్నారెడ్డి కాలనీకి చెందిన బిల్డర్ ఈశ్వర ప్రసాద్ జనసేనలో చేరారు. ఈయనతో పాటు వందమంది జనసేనలో చేరారు. జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు, టిడిపి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈశ్వర ప్రసాద్‌కు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. తిరుపతిలో అవినీతి పరులైన తండ్రీ కొడుకులను ఎన్నికల్లో ఓడించాలని ఆరణి శ్రీనివాసులు కోరారు. పవన్ కళ్యాణ్ ఆశయాలు, చంద్రబాబు నాయుడు విజనరీ, మోదీ అభివృద్ధిని చూసి ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు సుగుణమ్మ, మోహన్, ఊక విజయ్‌కుమార్, సరితా నాగరాజు, కేవి రమణ తోపాటు ప్రకాష్, ధర్మారెడ్డి, పి.దిలీప్, కుమార్, రాధిక, ఆదిలక్ష్మీ, దిలీప్, మురళి తదితరులు పాల్గొన్నారు.

దళితుల అభివృద్ధే ధ్యేయం: ఎంపీ రెడ్డెప్ప

ప్రజాశక్తి-చిత్తూరు డెస్క్: దళితుల అభివృద్ధి తన ధ్యేయం అని ఎంపీ రెడ్డప్ప అన్నారు. బుధవారం బంగారుపాళ్యం దళితవాడలో ఎన్నికల ప్రచార కార్యక్రమం మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితవాడలో ఉన్న కొన్ని సమస్యలను పరిష్కరించామని అంబేద్కర్ భవన నిర్మాణం, సిసి రోడ్లు, మురికినీటి కాలువలు ఏర్పాటు చేశామని తిరిగి ఈ పథకాలను కొనసాగించేందుకు వైసీపీకి పట్టం కట్టాలని ఇంకా ఉన్న సమస్యల పరిష్కారం కోసం ఎంపీ ప్రత్యేక నిధులతో గ్రామాలను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం గడపగడపకు వెళ్లి ప్రచార కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ చైర్మన్ కుమార్ రాజా, మాజీ ఎమ్మెల్యే లలిత కుమారి, వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి, జెడ్పిటిసి సోమశేఖర్, ఎంపిటీసీ ఉషారాణి, ఏఎంసీ ఉపాధ్యక్షులు సర్దార్, ఉపసర్పంచ్ కామరాజు, మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి, నాయకులు సుబ్రహ్మణ్యం, వాసు, జగదీష్, గోవిందు, దేవా పాల్గొన్నారు.

ప్రజాగళం యాత్రకు టిడిపి నాయకులు

ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం: పీలేరులో జరిగిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌తో కలిసి నిర్వహించిన ప్రజాదళం కార్యక్రమానికి ఎస్ఆర్ పురం మండలంలోని టిడిపి నాయకులు మండల పార్టీ అధ్యక్షులు గంధమనేని జయశంకర్ నాయుడు ఆధ్వర్యంలో భారీ ఎత్తున పాల్గొన్నారు. తయ్యూరు పంచాయతీ నుంచి నాగరాజు కొత్తపల్లి పంచాయతీ నుంచి సూరి రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు కలిసి భారీ ఎత్తున తరలివెళ్లారు. కార్యక్రమంలో యోగేశ్వర్ నాయుడు, గురునాథం, జీవన్ కుమార్, స్టాలిన్, సతీష్, రమేష్, స్వామినాథం, సోమశేఖర్, మధు పలువురు పాల్గొన్నారు.

వైసీపీలో చేరిక

ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం: మండలంలోని మెదవాడ గ్రామపంచాయతీ మెదవాడ గ్రామానికి చెందిన యువకులు డిప్యూటీ సీఎం నారాయణస్వామి సమక్షంలో శరవణ, ప్రకాష్, ప్రవీణ బాబు, హేమాద్రితో పాటు సుమారు 30మంది యువకులు వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలంటే వైసీపీ గెలుపుతోనే సాధ్యం అని అన్నారు. కార్యక్రమంలో నాయకులు కుప్పయ్య, రమణ, ప్రసాద్ రెడ్డి, జనార్ధన్, హరిప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

10 నుంచి శ్రీ భగవద్ రామానుజాచార్యుల అవతార మహోత్సవాలు

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: అన్నమాచార్య కళామందిరంలో టీటీడీ ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో 10 నుండి 12వ తేదీ వరకు శ్రీ రామానుజాచార్యుల అవతార మహోత్సవాలు జరగనున్నట్లు టీటీడీ ఓ ప్రకటనలో తెలిపింది. ఈ సందర్భంగా మూడు రోజుల పాటు సాయంత్రం 6 నుండి రాత్రి 8.30 గంటల వరకు శ్రీ భగవద్ రామానుజాచార్యులపై సాహితీ సదస్సు, సంగీత కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 10వ తేదీ సాయంత్రం 5.30 గంటలకు తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామివారి మంగళాశాసనాలతో శ్రీ రామానుజాచార్యుల అవతార మహోత్సవాలు ప్రారంభమవుతాయి. అనంతరం తిరుపతికి చెందిన ఆచార్య చక్రవర్తి రంగనాథన్ " శ్రీ రామానుజ వైభవం" పై ఉపన్యసిస్తారు. తరువాత తిరుపతికి చెందిన శ్రీమతి రేవతి బృందం భక్తి సంగీత కార్యక్రమం జరుగునుంది.

ప్రజాశక్తి
www.prajasakti.com
చిత్తూరు - తిరుపతి
గురువారం 9 మే 2024

సార్వత్రిక రణభేరి

బోయలకు అగ్ర భాగం

ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే బియ్యపు మధు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి క్షేత్ర ప్రాసస్త్యానికి మూలకారుకుడైన భక్త కున్నప్పకు గుర్తుగా నియోజకవర్గంలోని బోయ కులస్తులందరికీ అన్ని రంగాల్లో అగ్ర భాగమిస్తానని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి హామీ ఇచ్చారు. బోయ కులస్తులుగా జన్మించడం వారి పూర్వజన్మ సుకృతమని కొనియాడారు. పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాలులో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి శ్రీకాళహస్తి ప్రాంత బోయ కులస్తులతో ఆత్మీయ సమావేశంలో పాలుపంచుకున్నారు. ముక్కంటి క్షేత్రానికి, బోయ కులస్తులకు విడదీయరాని అనుబంధం ఉందని తెలియజేశారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో బోయడైన భక్తకన్నప్పకు మొదట పూజ చేస్తారని, ఆ తెగలో జన్మించిన బోయలు అదృష్టవంతులని తెలిపారు. శ్రీకాళహస్తి పట్టణంలో వాల్మీకి విగ్రహాన్ని, భక్తకన్నప్ప విగ్రహాలను

ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా, గురుమూర్తిని ఎంపీగా గెలిపించాలని కోరారు. ట్రస్ట్ బోర్డు చైర్మన్ అంజూరు శ్రీనివాసులు, బోయ వాల్మీకి సంఘం అధ్యక్షులు ధన బోయ, ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, చిన్న అబ్బయ్య, రఘునాథ్, అంకయ్య, పవన్, నవీన్, బాలు, గని, శివ, శ్రీను, మహేష్, మధు, మోహన్, పగడాల రాజు, స్వర్ణ మూర్తి, కంట ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వలస ఓటర్లపై గురి

- ఇతర ప్రాంతాల్లో ఉన్న ఓటర్ల వివరాలు సేకరణ
- పోలింగ్ రోజు రప్పించేందుకు ప్రయత్నం
- ఛార్జీలు ఖర్చులు భరించేందుకూ రెడీ

ప్రజాశక్తి-డక్కిలి: అన్నా.. బాగున్నారా.. ఈ నెల 13వ తేదీన ఎలక్షన్లు ఉన్నాయి.. గుర్తుంది. కదా..? తప్పకుండా అందరూ రావాలే. వదినను కూడా తీసుకుని రండ్రి. అందరూ మనపార్టీకే ఓటు వేయాలి. మనోళ్లను గెలిపించుకోవాలి. ఎంత పని ఉన్నా కొంచెం పక్కన పెట్టుకుని ముందే రావాలి. ప్రయాణ ఖర్చులు మేమే భరిస్తాం. అవసరమైతే ముందే పేమెంట్ కొడతాం.. ఇంతకీ.. నీది ఫోన్ పేనా..? గూగుల్ పేనా..? అన్న.." అంటూ, జిల్లా అంతటా ప్రధాన పార్టీల అభ్యర్థులు వలస ఓటర్లను సంప్రదిస్తున్నారు. ఎన్నికల్లో ప్రతీ ఓటు కీలకమే. ఒక్కో సందర్భంలో ఒక్క ఓటు తేడాతో గెలిచిన అభ్యర్థులు.. ఓడిన ఉద్దండులూ ఉన్నారు. అందుకే ప్రస్తుత ఎన్నికల సమయంలో ప్రతీ ఓటును అభ్యర్థులు మచ్చిక చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు. నిత్యం పొద్దున నిద్ర లేవగానే అందరి 'టచ్'లోకి వెళ్తున్నారు. ఇందు కోసం ప్రధాన పార్టీలకు చెందిన కార్యకర్తలు కొద్ది రోజులుగా కష్టపడుతున్నారు.

ఫోన్ పలకరింపులు..

ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా మెజారిటీ ఓట్లు సాధించేందుకు ప్రధాన పార్టీల అభ్యర్థులు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. నిత్యం ఓటర్లను పలకరించేలా ఓ వైపు ఇంటింటి ప్రచారాల ద్వారా స్థానికంగా ఉంటున్న ఓటర్ల మద్దతు కూడగట్టుకునే ప్రయత్నాలు ముమ్మరంగా చేస్తున్నారు. మరోవైపు ఉద్యోగం, వ్యాపారం, ఉపాధి, ఉన్నత చదువుల కోసం హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, నెల్లూరు, తిరుపతి, విజయవాడ తదితర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న నియోజకవర్గ ఓటర్లపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తున్నారు. తమ పార్టీ గుర్తుకు ఓటేయాలని ప్రత్యేకంగా టెలీకాలింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసి మరీ ఓటర్లను పలకరిస్తున్నారు.

ప్రత్యేకించి రవాణా సౌకర్యం కూడా..

సుదూర ప్రాంతాల్లో ఉంటున్న ఓటర్లను రప్పించేందుకు కొంతమంది అభ్యర్థులు రవాణా సౌకర్యం ఏర్పాటు చేస్తున్నట్లు సమాచారం. ఇంకొంత మంది ప్రయాణ ఖర్చులకు నగదు ఇస్తున్నట్లు తెలిసింది. అందుకోసం అభ్యర్థులు ఆయా నియోజకవర్గాల్లో బయట ప్రాంతాల్లో ఉంటున్న ఓటర్లను గుర్తించి తమ అనుచరుల ద్వారా ప్రత్యేకంగా రప్పించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని ఆయా పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

ఓటరు లిస్టు ఇప్పటికే జల్లెడ పట్టిన నేతలు..

జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో నేతలు విస్తృత ప్రచారాలు చేపడుతూనే బయట ప్రాంతాల్లో ఉంటున్న వారి వివరాలను జల్లెడ పట్టి ప్రత్యేక టీంలు ఏర్పాటు చేసి వారికి రప్పించేందుకు చర్యలు చేపడుతున్నారు. వెంకటగిరి నియోజకవర్గ పరిధిలోని వెంకటగిరి, రాపూరు పట్టణాల తోపాటు డక్కిలి, బాలాయపల్లి, సైదాపురం, కలువాయి మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన అనేక కుటుంబాలు ఉన్నాయి. నియోజకవర్గంలో 2,43,582 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో సుమారు 20000 మంది విద్య ఉద్యోగం ఉపాధి వ్యాపారం నిమిత్తం వివిధ ప్రాంతాల్లో ఉంటున్నారు. వారి ఓట్ల కోసం నాయకుల గురి పెట్టినట్లు తెలుస్తోంది. గెలుపే లక్ష్యంగా ఉన్న ఏ అవకాశాన్ని వదులుకోవడం లేదు.

చతురత చాటేరా.. నాడి పట్టేరా..!

దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఐఆర్ఎస్, రిటైర్డ్

వరప్రసాద్, ఐఏఎస్, రిటైర్డ్

విజయ్‌కుమార్, ఐఏఎస్, రిటైర్డ్

డాక్టర్ థామస్ | డాక్టర్ గురుమూర్తి | డాక్టర్ విజయశ్రీ | డాక్టర్ సునీల్‌కుమార్ | గుర్రప్ప, రిటైర్డ్ జడ్జి | డాక్టర్ చింతామోహన్

డాక్టర్లు, జడ్జి, ఐఆర్ఎస్, ఐఏఎస్, యాక్టర్లు సార్వత్రిక ఎన్నికల బరిలో మేధావులు

కలికిరి మురళిమోహన్, జర్నలిస్ట్

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

ఉమ్మడి చిత్తూరు జిల్లా ఎన్నికల బరిలో ఈసారి మేధావులు తలపడుతున్నారు.. విద్యాధికులు రాజకీయాల పట్ల ఆసక్తి చూపిస్తున్నారు. బూర్జువా, అభ్యుదయ భావజాలంతోనూ వీరు బరిలో దిగుతున్నారు. ఐదు నియోజకవర్గాల్లో ఐదు చోట్ల డాక్టర్లు, రెండు చోట్ల యాక్టర్లు, ఒకచోట రిటైర్ జడ్జి, రెండు చోట్ల ఐఎఎస్‌లు, ఒక్క చోట ఐఆర్ఎస్ పోటీలో ఉన్నారు. థామస్, నెలవల విజయశ్రీ మినహా, మిగిలినవారంతా రాజకీయాలను 'రుచి' చూసినవారే. రిజర్వుడు స్థానాల్లోనే మేధావులు ఎక్కువగా ఉండటం గమనార్హం. అయితే గత అనుభవాలు పరిశీలిస్తే వారికంటూ ప్రత్యేక 'ముద్ర' లేకుండానే వారి గెలుపు ఉండటం గమనార్హం.

చిత్తూరు పార్లమెంట్ రిజర్వు కావడంతో బాపట్లకు చెందిన ఓ రిటైర్ ఐఆర్ఎస్ అధికారి డాక్టర్ దుగ్గిమళ్ల ప్రసాద్‌రావు టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. అలాగే తిరుపతి పార్లమెంట్ రిజర్వులోనూ రిటైర్డ్ ఐఎఎస డాక్టర్ వరప్రసాద్ గతంలో ఎంపిగానూ, గూడూరు సిట్టింగ్ ఎంఎల్ఎగానూ ఉన్నారు. ప్రస్తుతం బిజెపి అభ్యర్థిగా బరిలో నిలిచారు. కాంగ్రెస్ తరపున గతంలో హ్యాట్రిక్ కొట్టిన కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ చింతామోహన్ ఇక్కడి నుంచే పోటీలో ఉన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ సిట్టింగ్ ఎంపి డాక్టర్ మద్దిల గురుమూర్తి బరిలో ఉన్నారు. లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థిగా రిటైర్డ్ ఐఎఎస్ విజయ్‌కుమార్, బిఎస్‌పి తరపున రిటైర్డ్ జడ్జి గుర్రప్ప పోటీ చేస్తున్నారు. నగరి నియోజకవర్గంలో సినీ యాక్టర్ ఆర్‌కె రోజా, పలమనేరు కాంగ్రెస్ అభ్యర్థిగా షార్ట్ ఫిల్మ్ యాక్టర్ శివశంకర్‌రెడ్డిలు బరిలో ఉన్నారు. పూతలపట్టు నియోజకవర్గం నుంచి డాక్టర్ సునీల్ రెండోసారి వైసిపి తరపున పోటీ చేస్తున్నారు. ప్రముఖ జర్నలిస్టు డాక్టర్ కలికిరి మురళీమోహన్ ఇక్కడ నుంచే బరిలో ఉన్నారు. సూళ్లూరుపేట టిడిపి అభ్యర్థి డాక్టర్ నెలవల విజయశ్రీ, జీడీనెల్లూరు టిడిపి అభ్యర్థి డాక్టర్ థామస్ తొలిసారి ఎన్నికల్లో పోటీచేస్తున్నారు.

సత్యవేడు నుంచి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్న ఎన్ఆర్ఐ రమేష్‌బాబు పోటీలో ఉన్నారు. ఈ సారి సార్వత్రిక ఎన్నికల బరిలో నిలిచిన వారిలో తిరుపతి ఎంపి రిజర్వుడ్ స్థానంలో ఎక్కువమంది డాక్టర్లు ఉండటం గమనార్హం.

వైసీపీ ట్రాప్‌లో పడొద్దు..

- టీడీపీ ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాద్‌రావు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: సార్వత్రిక ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని సరికొత్త డ్రామాలకు తెరతీసిన, వైసీపీ నాయకుల ట్రాప్‌లో పడొద్దు అని టీడీపీ ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాద్‌రావు హెచ్చరించారు. వైసీపీ వారి కల్లబొల్లి మాటలు నమ్మి మోసపోయి, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును అంధకారంలోకి నెట్టవద్దని విజ్ఞప్తి చేశారు. పూతలపట్టు నియోజకవర్గంలోని అయ్యప్పగారిపల్లి పంచాయతీ, కొండ కింద పల్లిలో బుధవారం ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని, అలాగే రోడ్ షో నిర్వహించారు. అంతకు ముందు కొండ కింద పల్లెకు చేరుకున్న ఉమ్మడి అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావుకు టిడిపి, బిజెపి, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ.. ప్రజల జీవితాలతో వెలుగులు నింపాలని.. టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు చేరువ చేసేందుకు సంకల్పించారని తెలిపారు. ముఖ్యంగా మహిళా సాధికారత కోసం స్త్రీశక్తి పేరుతో పథకాన్ని తీసుకొచ్చారని తెలిపారు. అంతేకాక అన్నదాతలకు అండగా నిలిచేందుకు ఏడాదికి రూ.20వేల పెట్టుబడి నిధి కింద ఇవ్వనున్నట్లు చెప్పారు. అదేవిధంగా పల్లె ప్రాంతాలలో నెలకున్న సమస్యలకు పరిష్కార మార్గాన్ని చూపుతానన్నారు. చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో నీటి ఎద్దడి నివారించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ఆపన్నహస్తం అందించేందుకు తాము సంసిద్ధమయ్యామని, ప్రజల సంక్షేమం కోసం పాటుపడే చంద్రబాబు నాయకత్వాన్ని ప్రజలు బలపరచాలని, ఎన్డీఏ కూటమిని గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు శంకరనాయుడు, ప్రభాకర్ నాయుడు, మోహన్ నాయుడు, హిమగిరి నాయుడు, ప్రజలు పాల్గొన్నారు.

కూటమికి పట్టం కట్టండి: కురుగొండ్ల

ప్రజాశక్తి-వెంకటగిరి రూరల్: కూటమికి అవకాశం ఇచ్చి ఎన్నికల్లో అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని టీడీపీ అభ్యర్థి కురుగొండ్ల రామకృష్ణ కోరారు. బుధవారం మండలంలోని పారువోలు, చింతగుంట పంచాయతీలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ మన నియోజకవర్గ అభివృద్ధి చెందాలంటే బిజెపి, జనసేన, తెలుగుదేశం పార్టీల అభ్యర్థులకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైసీపీ ప్రభుత్వం ప్రజలను, రైతులను మభ్యపెడుతూ మోసపూరితమైన హామీలిచ్చి ఎన్నడు లేని విధంగా ఇబ్బందులకు గురి చేసిందన్నారు. రైతుల పాసుబుక్కులపై జగన్మోహన్ రెడ్డి ఫోటోను పొందుపరచడం సమజసం కాదన్నారు. ఎన్నడూ లేని విధంగా రైతులు బ్యాంకు రుణాలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చంద్రబాబు ప్రవేశపెడుతున్న సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తూ పేదలందరికీ సమాన న్యాయం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. సోమశిల స్వర్ణముకి లింక్ కాల్వను, ఆల్తూరుపాడు రిజర్వాయర్ను పూర్తిచేస్తామని తద్వారా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగునీరు అందిస్తామన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంగోడు నాగేశ్వరరావు, నాయకులు చంద్రమోహన్ రెడ్డి, తనుజ రెడ్డి, రామచంద్రయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆస్తులను లాక్కునే ప్రభుత్వం వైసీపీది

- అబద్దాలు, మాయ మాటలతో వైసీపి అధికారంలోకొచ్చింది
- పేదలు అభివృద్ధి చెందాలంటే టీడీపీ అధికారంలోకి రావాలి
- పూతలపట్టు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళిమోహన్



ప్రజాశక్తి-చిత్తూరు డెస్క్: తెలుగుదేశం పార్టీ గెలుపు ప్రజలకు చాలా అవసరమని, పేదలు అభివృద్ధి చెందాలంటే తమ పార్టీ అధికారంలోకి రావాలని పూతలపట్టు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళిమోహన్ అన్నారు. బుధవారం యాదమరి మండలం, కోనపల్లె గ్రామంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త కబడ్డీ బాబు (వెంకట ప్రసాద్) ఆధ్వర్యంలో నిర్వహించిన పార్టీ ఎన్నికల ప్రచారానికి పూతలపట్టు మురళిమోహన్ హాజరయ్యారు. కోనాపల్లె గ్రామస్తులను ఆప్యాయంగా పలకరిస్తూ మండల నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రతి గడప గడపకు వెళ్ళి మ్యానీఫెస్టోను ప్రజలకు వివరిస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మురళిమోహన్ ప్రసంగిస్తూ.. ప్రజలు తెలుగుదేశం పార్టీపై చూపే ప్రేమ అభిమానులు మరిచి పోలేనిదన్నారు. పార్టీ గెలుపు ప్రజలకు అవసరమని, ప్రజల ధన, మాన, ప్రాణ రక్షణకై ప్రభుత్వం ఉండాలని తెలిపారు. కానీ వైసీపి ప్రభుత్వం ప్రజల ఆస్తులను సైతం లాక్కునేందుకు ప్రయత్నం చేస్తుందని తెలిపారు. రాష్ట్ర తలసరి ఆదాయంను పెంచి ప్రజలకు సేవలందిస్తామని చెప్పిన వైసీపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత లక్షల కోట్ల రూపాయలు అప్పు చేసి ప్రజలపై భారం మోపిందని విమర్శించారు. అబద్దాలు, మాయ మాటలు చెప్పి వైసీపి ప్రభుత్వం గద్దెను ఎక్కిందన్నారు. పేదలంటే వైసీపి ప్రభుత్వంకు పట్టదని, మా ఎస్సీలు, మా ఎస్టీలు, మా బీసీలు అంటునే తీరని ద్రోహం చేసిందన్నారు. పేదల జీవితాలు అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని, ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ప్రముఖ పారిశ్రామిక వేత్తలు కబ్బడీ బాబు (వెంకట ప్రసాద్), నిత్యానంద, సౌందర్య రాజన్, మురార్జీ యాదవ్, వెంకటేష్ రబ్బీ, అమరనాథ్ నాయుడు, కరందాస్ పాల్గొన్నారు.

మాది వలస పార్టీ

- జోరుగా పార్టీల్లోకి జంపింగ్‌లు
- ఎన్నికల వేళ వేడిపుట్టిస్తున్న ట్రెండ్
- ఇంతకీ అందులో నిజమెంత

అక్కడా ఉంటాం.. ఇక్కడా ఉంటాం.!

ప్రజాశక్తి-తిరుపతి డెస్క్: రాజకీయాల్లో ఎప్పుడు ఏం జరుగుతుందో ఎవరికీ తెలియదు. కొన్ని సందర్భాల్లో అంచనాలు తారుమారై ఊహలకు అందని విధంగా పరిస్థితిలు ఏర్పడతాయి. ప్రధాన రాజకీయ పార్టీలు శ్రేణులను ఉత్తేజింపజేసుకొని ఎన్నికల రణరంగం లోకి దిగేదాక ఒక లెక్క వారిని ఫిరాయింపులకు గురి కాకుండా కంటకాయడం మరో లెక్క. అలా ఎందుకు జరుగుతుందంటే.. గత 20ఏళ్లప్పుడు వరకూ రాజకీయాల్లో నాయకులు అటు ఇటు పార్టీలు మారుతుండే వారు కానీ కార్యకర్త మాత్రం ఎత్తిన జెండా వదలకుండా గెలుపే లక్ష్యంగా కష్టపడే వారు. నానాటికీ మారుతున్న పరిస్థితుల ప్రభావంతో ప్రధాన పార్టీలకంటే వలసపార్టీకే అధిక ప్రాధాన్యత ఉంది. ఇంతకీ ఆ వలస పార్టీ ఎంటీ అనుకుంటున్నారా.. అదే నండి అధికారం ఎక్కడ ఉంటే అక్కడ ఉండే నేతలంతా జత కట్టే సమూహం. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రతి రోజు పార్టీలో చేరికలు జరుగుతున్నాయి. నేతల పంచకు చేరి భక్తిని చాటుకొని కండువాలు కప్పుకొని పార్టీ తీర్థం పుచ్చుకుంటున్నారు. ఈ వ్యవహారమంతా ప్రధాన టీడీపీ, వైసీపీ, జనసేన పార్టీలో కనిపిస్తోంది. ఎన్నికల వేళ ప్రధాన పార్టీ అభ్యర్థులు పార్టీ చేరికలపై దృష్టి సారించి ఆకర్షించేందుకు ట్రెండ్ సృష్టించారు. దాదాపుగా 3నెలల నుంచి ఈ వ్యవహారం జరుగుతున్నా ఎన్నికలు అతి సమీపంలో ఉండడంతో మరింత మందిని ఆకర్షించి పార్టీలో చేర్పించుకొని విజయావకాశాలు తమకే ఉన్నాయనేలా వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. చంద్రగిరి, పలమనేరు, తిరుపతి, శ్రీకాళహస్తి, నగరి, పూతలపట్టు మండలాల్లో ఈ సీన్ కనిపిస్తోంది. ప్రధాన పార్టీ అభ్యర్థులు ప్రలోభపెట్టి పార్టీ కండువాలు కప్పినా.. గంటల వ్యవదిలోనే మళ్లీ పార్టీలు మారుతుండడం చర్చనీయాంశంగా మారింది. ఎన్నికల వేళ జరుగుతున్న ఈ తరహా రాజకీయ క్రీడలో విశ్వసనీయతకు విలువ లేకుండా పోతోందని విశ్లేషకులు పరిపరి విధాలుగా చర్చించుకుంటున్నారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని ఆదరించండి: నారాయణస్వామి

ప్రజాశక్తి-కార్వేటినగరం: సంక్షేమ ప్రభుత్వాన్ని ఆదరించి అభివృద్ధికి పట్టం కట్టాలని డిప్యూటీ సీఎం నారాయణస్వామి అన్నారు. బుధవారం మంత్రి స్వగ్రామం పాదిరికుప్పం గ్రామంలో ఎంపీపీ లత ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారాయణస్వామి మాట్లాడుతూ వైఎస్ జగన్ రాష్ట్రంలో దళితులకు పెద్ద పీట వేశారని, తన క్యాబినెట్లో దళితుడికి డిప్యూటీ సీఎంగా పదవి ఇచ్చిన ఘనత సీఎం జగనన్నకే దక్కుతుందన్నారు. అదే విధంగా విజయవాడ నడిబొడ్డున 210అడుగుల ఎత్తులో రాజ్యాంగ నిర్మాత దళితుల ఆశాజ్యోతి డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి మరోసారి దళిత పక్షపాతని నిరూపించుకున్నారనీ గుర్తు చేశారు. నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధిని చూసి ఓర్వలేక తెలుగు తమ్ముళ్లు దళితవాడల్లో డబ్బులిచ్చి తనని, తన కుమార్తెను తిట్టించే ప్రయత్నం చేస్తున్నారని అది మానుకోవాలని, లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. చంద్రబాబు అధికార దాహంతో అమలుకు సాధ్యం కాన్ని హామీలిస్తున్నరని అవి నమ్మి మోసపోకండన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా కృపాలక్ష్మిని, ఎంపీ అభ్యర్థి రెడ్డెప్పను అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు ఫ్యాను గుర్తుకు ఓటేయాలన్నారు. నాయకులు బాలాజీ, శేఖర్‌రాజు, ధనంజయవర్మ, లోకనాధరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాసులు, దేశయ్య, రాజారత్నం, వెంకటస్వామి పాల్గొన్నారు.

'టిడిపి తోనే గీత కార్మికులకు న్యాయం'

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న కాలంలోనే బీసీ కులాలకు న్యాయం జరిగిందని ఈడిగ గౌడ, బీసీ సాధికార సమితి కన్వీనర్ బుస్సా నాగరాజు తెలిపారు. టిడిపి అభ్యర్థుల విజయం కోసం బుధవారం చిత్తూరు నగరంలో కల్లుగీత కార్మికులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం చంద్రబాబు నాయుడు ఎంతో కషి చేశారని, 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే కల్లుగీత కార్మికులను ఆదుకునేలా డిక్లరేషన్ ప్రకటించడం ఎంతో అభినందనీయం అన్నారు. సమావేశంలో ఈడిగ గౌడ్ బీసీ సాధికార సమితి సభ్యులు రెడ్డప్ప గౌడ్, తులసీరామ్ గౌడ్, హరి ప్రసాద్ గౌడ్ పాల్గొన్నారు.

రాష్ట్రం బాగుపడాలంటే చంద్రబాబు రావాలి

ప్రజాశక్తి- గంగాధరనెల్లూరు: రాష్ట్రం బాగుపడాలంటే టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని, నియోజవర్గ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి నీయాజ్ అలీ, టిడిపి పార్లమెంట్ టిఎన్‌టియుసి అధికార ప్రతినిధి జీవరత్నం అన్నారు. బుధవారం మండలంలోని తూగుండ్రం పంచాయతీలో పలు గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్, ఎంపీ అభ్యర్థి ప్రసాద్‌రావులను గెలిపించాలని కోరారు.

వైసిపి నుంచి టిడిపిలోకి 30 మంది మహిళలు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: నగరంలోని 30వ డివిజన్ పరిధిలోని అశోకపురంకు చెందిన 30 మంది ముస్లీం మహిళలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. బుధవారం బీవీ రెడ్డి కాలనీలోని ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, టిడిపి నేత ఎల్బీఐ లోకేష్ రెడ్డిల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి మాజీ ఎమ్మెల్సీ దొరబాబు తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. టిడిపిలో చేరిన మహిళలు మాట్లాడుతూ వైసీపీ పాలనలో తీవ్ర ఇబ్బందులకు గురయ్యామని, జగన్ మోహన్ రెడ్డి వింతపోకడలు, అణచివేత ధోరణిలు నచ్చకుండానే తెలుగుదేశం పార్టీలో చేరామని వెల్లడించారు. నియోజకవర్గ పరిశీలకులు అల్లంటి సునీల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్ సైన్స్‌లో యామినికి డాక్టరేట్

ప్రజాశక్తి - క్యాంపస్: శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన పరిశోధక విద్యార్థి ఓ.యామినికి డాక్టరేట్ ప్రదానం చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన డాక్టర్ జివి రమేష్ బాబు పర్యవేక్షణలో "డిజైన్ అండ్ డెవలప్మెంట్ ఆఫ్ ఎ నావెల్ ఫ్యూచర్ ప్రాబబిలిటీ బేస్డ్ డిసిషన్ ట్రీ అల్గారిదం విత్ అప్లికేషన్" అనే అంశంపై సిద్ధాంత గ్రంథాన్ని విశ్వవిద్యాలయానికి సమర్పించినట్లు వెల్లడించారు. ఇందుకుగాను ఆమెకు డాక్టరేట్ డిగ్రీని ప్రదానం చేసినట్లు తెలిపారు. ఓ.యామిని పలు జాతీయ, అంతర్జాతీయ పరిశోధన జర్నల్ లలో అనేక పరిశోధన పత్రాలను ప్రచురించినట్లు వివరించారు. ఓ.యామినికి డాక్టరేట్ అవార్డు రావడం పట్ల పలువురు ఆచార్యులు, పరిశోధకులు, బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

టీడీపీ, జనసేన నుంచి వైసీపీలో చేరిక

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ఏర్పేడు మండలం కందాడు గ్రామానికి చెందిన టీడీపీ, జనసేన నాయకులు బుధవారం వైసీపీలో చేరారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ ఎన్నికల్లో తన విజయానికి సహకరించాలని కోరారు. చక్రపాణి, మణికంఠ, ఈశ్వర్, రాజశేఖర్ తదితరులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.

FORMAT C-1

(For candidate to publish in Newspapers,TV)

Declaration about criminal cases

(As per the judgement dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors Vs. Union of India & Anr.)

Name and address of candidate: **I.RIYAZ BASHA, Son of C.S. IMAM ALI LALU GARDEN, CHITTOOR**

Name of Political Party: **INDEPENDENT**

(Independent candidates should write "Independent" here)

Name of Election: **GENERAL ELECTION - 2024 (ASSEMBELY, ANDHRA PRADESH)**

*Name of Constituency: **172 - CHITTOOR CONSTITUENCY**

I, **RIYAZ BASHA,** (Name of candidate) a condidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A)Pending criminal cases

Sl. No.	Name of the Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1.	IV Addl. JMFC Court Chittoor and the same is transferred to judicial magistrate of 1st class - cum special court for trail of cases relating read sanders smuggiing Tirupati (Not yet renumbered)	Cr.NO. 244/2013 of Chittoor I Town P.S. C.C.No.163 of 2016	Not applicable	U/s 379 IPC Sec.20 and 29(c) (b) of A.P. Forest Act 1967 and Section 3&4 of read sander wood and read sander transit rules 1970
2.	Transferred to Judical Magistrate of 1st Class - Cum Special court for trail of caes relating read sanders smuggiing Tirupati (Not yet renumbered)	Cr.NO. 121/2014 of Chittoor I Town P.S.	Not applicable	U/s 379, 109 IPC, Sec32, 29 of A.P. Forest Sec.29 wild life protection Act etc.,
3.	Judical Magistrate of 1st Class - Cum Special court for trail of caes relating read sanders smuggiing Tirupati (Not yet renumbered)	Cr.NO. 137/2014 of G.D. Nellore P.S RSS.SC 497/2022	Not applicable	U/s 307,353,379,411IPC Sec.32,29 of A.P. Forest Act and Read sanders wood transit rules 1969, section 29 of wild life protection act 1972, Sec.55(2), 58 of Biological diversity act 2002
4.	Transferred to Judical Magistrate of 1st Class - Cum Special court for trail of caes relating read sanders smuggiing Tirupati (Not yet renumbered)	Cr.NO. 24/2015 of G.D. Nellore P.S	Not applicable	U/s 447,379,307,353,120 (b),& 109 IPC, R/W 34 IPC, Sec.9 &32 of Sandalr wood and red sander transit rules, Sec.58 of Biodiversity Act, Sec.24 (b) & 25 (1) of I.A Act 1989
5.	IV Addl. JMFC Court Chittoor and the same is transferred to judicial magistrate of 1st class - cum special court for trail of cases relating read sanders smuggiing Tirupati (Not yet renumbered)	Cr.NO. 31/2014 of Kanipakam P.S PRC.No.56/ 2015	Not applicable	U/S 353,307,109,379 IPC R/W 34 IPC and Sec.20 (I) & III, IV, X of A.P. sandal wood and red sandal wood transit rules 1989 Sec.30 of Indian Arms Act.1959.
6.	Transferred to Judical Magistrate of 1st Class - Cum Special court for trail of caes relating read sanders smuggiing Tirupati (Not yet renumbered)	Cr.NO. 170/2014 of Nagari UPS	Not applicable	U/S 307,353,379,411 IPC, Sec.32 & 29 of A.P. Forest Act 1967, Rule 3 of A.P. Sandal Wood and red sander wood transits rule, 1969, Sec.29 of Wild Life Act 1972 Sec.55(2) and 58 of Biodiversity Act.2002

'బొజ్జల గెలవాలి' : గాలి మురళి నాయుడు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: నియోజకవర్గంలో బొజ్జల గోపాలకృష్ణారెడ్డి కాలంనాటి పాలన తిరిగి రావాలంటే ఆయన తనయుడు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని గెలిపించాలని టిడిపి తొట్టంబేడు మండల అధ్యక్షుడు గాలి మురళి నాయుడు పిలుపునిచ్చారు. తొట్టంబేడు మండలంలోని చిన్న సింగమాల గ్రామంలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. వైసిపి పాలనకు, టిడిపి పాలకు మధ్య తేడాను ప్రజలు గమనించాలనీ, రానున్న ఎన్నికల్లో ఎన్డీఏ కోటమి తరపున ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు పోటీ చేస్తున్న బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని, వరప్రసాద్‌లో గెలిపించాలని పిలుపునిచ్చారు. క్లస్టర్ ఇంచార్జ్ రావెళ్ల మునిరాజా నాయుడు, ఎస్సీవీ కిరణ్, గుర్రప్ప, సునీల్, చింత గింజల సునీల్, కుమార్, మురళి, కమల్నాథ్, హరినాయుడు, మునికృష్ణ, గోపి, మాధవి, జగ్గయ్య, వెంకటేశులు, సాలి రాజా పాల్గొన్నారు.

'టిడిపికి వెలమలే పట్టుగొమ్మలు'

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి వెలమ నాయుడులే పట్టుగొమ్మలని ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అన్నారు. బుధవారం అయిన స్థానిక ఎస్ఎస్ కళ్యాణ మండపంలో వెలమ సామాజిక వర్గం నాయకులతో సమావేశం అయ్యారు. టిడిపికి అనాదిగా వెలమలు చేస్తున్న కృషిని ఈ సందర్భంగా కొనియాడారు. రానున్న ఎన్నికల్లో సైతం వెలమలు టిడిపికి అండగా నిలబడి గెలిపించాలని కోరారు.

వైసీపీ నుంచి టీడీపీలోకి ప్రముఖులు

ప్రజాశక్తి- చిత్తూరు డెస్క్: నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్ సమక్షంలో వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి పలువురు ప్రముఖులు చేరారు. పార్టీలో చేరిన వారిలో శ్రీశైలం ఆలయ మాజీ ఛైర్మన్ రెడ్డివారి చక్రపాణి రెడ్డి, వడమాలపేట జడ్పిటిసి మురళీధర్ రెడ్డి, విజయపురం మండల మాజీ అధ్యక్షుడు, ఎంపీటీసీ లక్ష్మీపతి రాజు, కొప్పేడు ఎంపీటీసీ రెడ్డివారి భాస్కర్ రెడ్డి, చవరం బాకం సర్పంచ్ మనోహర్ నాయుడు, మాజీ సింగిల్ విండో ఛైర్మన్ నాగభూషణం రాజు, కైపాకం సర్పంచ్ ప్రభాకర్,జి ఎన్ కండ్రిగ సర్పంచ్ జయచంద్రా రెడ్డి, నెట్టేరి సర్పంచ్ మురళి, శ్రీ రామాపురం సర్పంచ్ గార్లపాటి జయమ్మ, కొప్పేడు సర్పంచ్ సంపూర్ణ, చవరంబాకం ఎంపీటీసీ విజయ, నగరి మునిసిపల్ మాజీ కౌన్సిలర్ గౌరీ, కాయం మాజీ సర్పంచ్ తులసీరామ్ రెడ్డి ఉన్నారు. వీరికి చంద్రబాబు నాయుడు చేతులు మీదుగా టిడిపి కండువా కప్పుకుంటున్న పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

'కోనేటి'ని గెలిపించండి : మునస్వామి యాదవ్

ప్రజాశక్తి- కేవీబీ పురం: మండలంలోని కాలంగి, బ్రాహ్మణపల్లి, రాగిగుంట, మర్రిగుంట, వేమలపూడి, రాయిపేడు, సదాశివపురం, సిద్ధనాయుడు కండ్రిగ, ఓలురు, పాతపాలెం గ్రామాల్లో మునస్వామి యాదవ్ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోనేటి ఆదిమూలంను గెలిపించాలంటూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి గ్రామానికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి కోనేటి ఆదిమూలాన్ని ఎక్కువ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.

టీడీపీలోకి భారీగా వలసలు

ప్రజాశక్తి- రామచంద్రపురం (చంద్రగిరి): చంద్రగిరి సర్పంచ్ రూప రామ్మూర్తి, వార్డు సభ్యులు రేఖ, లక్ష్మి భార్గవి, ప్రవీణ్, సాబీర, సుదర్శన్, కుమార్‌లు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వైసీపీలో ఇమడలేక పార్టీని వీడుతున్ననట్లు సర్పంచ్ పేర్కొన్నారు. 5 ఏళ్లుగా పులివర్తి నాని చేస్తున్న ప్రజాపోరాటాలు గురించి కొనియాడారు. పంచాయతీలో భారీ మెజారిటీ తీసుకువస్తామని సర్పంచ్ రూపా రామ్మూర్తి, వార్డు సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో ఎం.సురేష్, వి.గణపతి నాయుడు, రమేష్ రెడ్డి, ఎస్.గౌస్‌బాషా, సుబ్రహ్మణ్యం నాయుడు, ఎం.చంద్రశేఖర్ రెడ్డి, ఎస్.ధనంజయ రెడ్డి పాల్గొన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, చెవిరెడ్డి కుటుంబంపై విశ్వాసం కోల్పోయిన అక్కగార్ల కాలనీకి చెందిన కొందరు యువకులు, ఆర్‌సిపురంకు చెందిన వైసీపీ నేతలు నాని సమక్షలో టిడిపిలో చేరారు.

మరో పది మంది టీడీపీకి గుడ్ బై

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సమయం దగ్గర పడుతున్న వేళ బీజేపీ, టీడీపీ, జనసేన కూటమికి మరో షాక్ తగిలింది. టీడీపీ నాయకుడు శ్రీధర్ వర్మ సమీప బంధువు వాసుదేవ వర్మతో పాటు గురునాథం, బాబు, భార్గవ్, నిఖిల్, చందు, సాయి, తేజ, రంగనాయకి, జయంతి, ఏ.జయంతి, శంకరమ్మ, దేశమ్మ, మరో 20మంది తెలుగుదేశం పార్టీకి గుడ్ బై చెప్పి, వైఎస్సార్ సీపీలో చేరారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు ఎన్.రాజారెడ్డి ఆధ్వర్యంలో వారు వైఎస్సార్ సీపీలో చేరగా, టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి వారికి కండువాలు కప్పి, ఆహ్వానించారు. స్థానిక పద్మావతి పురంలోని భూమన నివాసం వద్ద బుధవారం సాయంత్రం జరిగిన ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు అనిల్ రెడ్డి, హరిప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

				Sec.27 of the Arms Act 2002 R/W 34 IPC
7.	Transferred to Judical Magistrate of 1st Class - Cum Special court for trail of caes relating read sanders smuggiing Tirupati (Not yet renum-bered)	Cr.NO. 93/2014 of Panjani P.S	Not appli-cable	U/S 307, 353,479,411 IPC & Sec.32 and 29 of A.P. Forest Act. 1967
8.	Judical Magistrate of 1st Class - Cum Special court for trail of caes relating read sanders smuggiing Tirupati (Not yet renumbered)	Cr.NO. 135/2014 of Puthalapattu P.S RSS.SC No.24/2023	Not appli-cable	U/S 307, 307,353,109 IPC & Sec.29,32 of A.P. Forest Act. 1967 R/W Rule 3 of Sandal Wood and Red Sanders Wood transit Rules 1969, Sec.29 wild lift (protec-tion) Act.1972, Sec.55(2) of biodiversity Act.2002 and Sec.379 IPC & sec.27 of Arms Act.
9.	Transferred to Judical Magistrate of 1st Class - Cum Special court for trail of caes relating read sanders smuggiing Tirupati (Not yet renum-bered)	Cr.NO. 63/2014 of Rompicherla P.S	Not appli-cable	U/r 29,32 of A.P. forest Act.1967, rule 3 of A.P. Sandal Wood and red sanders Transit ruls 1969, Sec.29 of wild life (protection) Act.1972 Sec.55(2) of Biological diversity act 2002, sec.30 of Indian Arms act and Sec.353, 307, 379 and 109 IPC
10.	Transferred to Judical Magistrate of 1st Class - Cum Special court for trail of caes relating read sanders smuggiing Tirupati (Not yet renum-bered)	Cr.NO. 65/2014 of Rompicherla P.S	Not appli-cable	U/s 307,353,379, 411 IPC & Sec.29,32 of A.P. Forest act 1967 R/W rule 3 of sandal wood and red sanders wood transit rules - 1969
11.	Hon'ble JFMC Court Vayalapdu	Cr.No.76/2014 ofVayalapadu P.S	Not appli-cable	U/s. 307,353,109 IPC & Sec.29, 32 of A.P. Forest Act.1967 R/w Rule 3 of Sandal Wood and Red Sanders Wood Transit Rule 1969, Sec.29 wild lift (protection) Act.1972 Sec.22(2) of Biodiversity act.2002 and Se.379 IPC & Sec.27 of Arms Act.
12.	Judicial Magistrate of 1st Class - cum Speicalcourt for trail ofcases relating red sanders smuggling Tirupati	Cr.No.73/2014 of Bakarapeta P.S RSS.No.1242/ 2023	Not appli-cable	U/s. 307,353, 379, 411 IPC & Sec.29,32 of A.P. Forest Act 1967 R/W Rule 3 of Sandal Wood andred sanders wood transit rules 1969
13.	Judicial Magistrate of 1st Class - cum Speicalcourt for trail ofcases relating red sanders smuggling Tirupati	Cr.No.113/ 2014 of Sathyavedu P.S RSS.No.55/ 2023	Not appli-cable	U/s. 307,353, 379, 411 IPC & Sec.29,32 of A.P. Forest Act 1967 R/W Rule 3 of Sandal Wood andred sanders wood transit rules 1969

(B) Details about cases of conviction for criminal offences

Sl.No.	Name of Court &date(s)of order(s)	Description of office(s) & punishment imposed	Maximum Punishment Imposed
1.	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE

Sd/- RIYAZ BASHA,
172 - CHITTOOR CONSTITUENCY

సైన్సు విద్యార్థుల కృషి అమోఘం : ఎస్వీయూ విసి

ప్రజాశక్తి- క్యాంపస్: శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ప్రగతికి సైన్స్ విద్యార్థుల కృషి అమోఘమనీ ఎస్వీయూ విసి ఆచార్య శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ సైన్స్ కళాశాల దినోత్సవ వేడుకలు బుధవారం శ్రీనివాస ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. గత దశాబ్ద కాలంగా ఆగిన కళాశాల దినోత్సవ వేడుకలు మళ్ళీ ఈ విద్యాసంవత్సరం నుంచి ఎస్వీయూ ఉపకులపతి ఆచార్య శ్రీకాంత్ రెడ్డి ప్రోత్సాహంతో ప్రారంభమయ్యాయని తెలిపారు. కళాశాల దినోత్సవ వేడుకల సభకు అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ ఆచార్య తులసీ రామకృష్ణారెడ్డి 2023-24 విద్యాసంవత్సరంలో సైన్స్ కళాశాలలో జరిగిన పరిశోధనలు, జాతీయ, అంతర్జాతీయ సదస్సుల వివరాలు తెలియజేశారు. ఎస్వీయూ సైన్స్ కళాశాల ఆచార్యులు 124 జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో పాత్ర సమర్పణ చేశారని, 24 అవార్డులు ఆచార్యులు పొందరని, 206 పేపర్స్, 7 పేటెంట్స్ పొందారని తెలిపారు. పూర్వవిద్యార్థుల అందచేసిన ఆర్థిక సహకారాన్ని కూడా తెలిపారు. ఆచార్య వంగిమళ్ల శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఎస్వీయూ సైన్స్ కళాశాల పరిశోధనలో, అభివృద్ధిలో , పేటెంట్స్ విషయాల్లో విశ్వవిద్యాలయంలో ముందంజలో వుందని అభినందించారు. సైన్స్ విద్యార్థులు చురుకుదనంలో, మేధస్సులో ముందు వరుసలో వుండడమే కాకుండా, సాంస్కతిక కార్యక్రమాల భాగస్వామ్యాన్ని కలిగి వుండడం సంతోషించదగ్గ విషయమన్నారు. న్యాక్ ఉత్తమ గ్రేట్ సాధించడంలో సైన్స్ కళాశాల చూపిన ప్రతిభ ప్రశంసనీయమన్నారు. ఈ సదస్సుకు విశిష్టత అతిథిగా విచ్చేసిన ఎన్ఏఆర్ఎల్ డైరెక్టర్ డాక్టర్ అమిత్ కుమార్ పాత్ర మాట్లాడుతూ మనం జరుపుకొనే సైన్స్ డే ఉత్సవాలు మనలోని ప్రతిభా పాఠవాలు ప్రదర్శించే వేదికలని, పాఠశాల స్థాయి నుంచి విశ్వవిద్యాలయ స్థాయి వరకు ఎన్నో అవకాశాలు సైన్స్ దినోత్సవాలు కల్పిస్తున్నాయన్నారు. కావున ప్రతి సైన్స్ విద్యార్థి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు సొంతం చేసుకుంటూ సమాజాభివృద్ధికి, పర్యావరణ పరిరక్షణకు సహకారాన్ని అందించాలని కోరారు. వాలీబాల్, క్రికెట్, కబడ్డీ మొదలైన క్రీడల్లో విజయం సాధించిన విద్యార్థులకు అతిథులు మెమొంటోలు అందజేశారు. రిజిస్ట్రార్ ఆచార్య మహమ్మద్ హుస్సేన్, సైన్స్ కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ ఆచార్య పద్మావతి, అతిథులుగా పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్న ఉద్యోగులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్ సార్వత్రిక ఎన్నికలు- 2024 నేపథ్యంలో ఇతర జిల్లాలలో పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకున్న వారు తమ ఓటు హక్కును జిల్లా కేంద్రం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో వరుసగా బుధవారం నాలుగో రోజు వినియోగించుకున్నారు. ఫెసిలిటేషన్ కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వచ్చే వారికి ఎటువంటి అసౌకర్యం కలిగించకుండా జిల్లా యంత్రాంగం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది. ఎన్నికల విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే స్థానిక పివికెఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫెసిలిటేషన్ సెంటర్‌లో ప్రభుత్వ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగిందని జిల్లా జాయింట్ కలెక్టర్, చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం ఆర్ఓ. పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ ఉత్తర్వులతో ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ అవకాశం కల్పించడంతో నాలుగవ రోజు బుధవారం ఉదయం నుండి అత్యవసర సేవలు అందించే వైద్య ఆరోగ్య, పోలీస్, స్త్రీ శిశు సంక్షేమ శాఖలతో పాటు వీడియో, ఫొటోగ్రాఫర్స్ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకుంటున్న వారి వద్ద ఎలక్షన్ డ్యూటీ కాపీ, ఓటర్ ఐడి, ఆధార్ కార్డును పరిశీలించిన తర్వాతనే పోస్టల్ బ్యాలెట్ ఇవ్వాలని పోలింగ్ సిబ్బందిని ఆదేశించారు. ఫెసిలిటేషన్ సెంటర్‌లో పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకొని ఓటర్లకు తాగునీరు మజ్జిగ, స్నాక్స్‌తో పాటుగా మెడికల్ క్యాంపును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఏఆర్ఓలు డాక్టర్ జె.అరుణ, శ్రీనివాసులు రెడ్డి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

'కూటమికి ఓటు.. మైనార్టీలకు చేటు..'

ప్రజాశక్తి - గూడూరు టౌన్: గూడూరు పట్టణంలోని వైసిపి కార్యాలయంలో బుధవారం ముస్లీం, మైనార్టీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి మొహమ్మద్ మగ్ధూమ్ మొహిద్దీన్ మాట్లాడుతూ కూటమిని నమ్మవద్దు అని, కూటమికి ఓటు వేస్తే ముస్లింలకు చేటు చేసినట్టు అవుతుందని అన్నారు. ముస్లింలు 95శాతం వైఎస్ జగన్మోహన్ రెడ్డి వెంటే ఉన్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకు ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలిసి ప్రతిపక్ష నాయకులకు భయం మొదలైందన్నారు. ముస్లిం మైనార్టీలు మరోసారి జగన్‌ను సిఎంగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాలేషా, జలీల్, ఎస్దాని, తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి: డాక్టర్ దివాకర్

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: ఈనెల 13వ తేదీ నిర్వహించనున్న పార్లమెంట్, శాసనసభ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ బూత్ల వద్ద వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి దివాకర్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. బుధవారం బుచ్చినాయుడు కండ్రిగ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ వర్కర్లకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆరోగ్య సిబ్బందితో పాటు విధిగా సహాయక చర్యలు చేపట్టాలన్నారు. ఆశా కార్యకర్తలు ఉదయం 7 గంటలకే అవసరమైన మెడిసిన్ కిట్లతో ఎవరికి నిర్ణయించిన బూత్ల వద్దకు వారు చేరుకోవాలని తెలిపారు. ప్రధానంగా వేసవి తీవ్రత అధికంగా ఉండడంతో ఏ ఒక్కరూ అనారోగ్యానికి గురి కాకుండా వడ దెబ్బకు లోను కాకుండా తగు జాగ్రత్తలు పాటించాలని ఆదేశించారు. బుచ్చినాయుడు కండ్రిగ పిహెచ్సి పరిధిలో జరుగుతున్న పోలింగ్ బూత్‌లకు ప్రథమ చికిత్స, మందులతో కూడిన కిట్లను వైద్యాధికారి సిబ్బందికి అందించారు. వాటిలో అవసరమైన ఓఆర్ఎస్ ప్యాకెట్స్, ప్రథమ చికిత్స సామగ్రి ఏర్పాట్లను ఫార్మసిస్ట్ మమత పర్యవేక్షించారు. సిహెచ్ఓ సూపర్వైజర్ వెంకటేశ్వర్లు పిహెచ్ఎన్, ఏఎన్ఎమ్స్, హెల్త్ అసిస్టెంట్, ఎంఎల్ హెచ్ పి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

నీటి సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి- బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని పివి కండ్రిక పంచాయతీలోని కృష్ణాపురం కాలనీలో మోటార్, స్టాటర్ మరమ్మతులకు గురికావడంతో గత కొంత కాలంగా కాలనీవాసులు నీటి సమస్యను ఎదుర్కొన్నారు. సమస్యను తెలుసుకున్న సర్పంచ్ యనమల కోటమ్మ తన సొంత నిధులతో వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు యనమల ప్రసాద్ పాల్ చొరవ తీసుకుని మోటార్ వైడింగ్ స్టాటర్ కొత్తవి బిగించి నీటి సమస్యను పరిష్కారం చూపారు.

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011(Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)
Name and address of candidate : **CH. PUNYAMURTHY S/o Late C. SUBRAMANAYAM Aged 50 years, resident of D.No.23-8-112, Royal Nagar, Near Canara Bank, Tirupati, Tirupati District, ANDRA PRADESH.**
Name of political party: **United Republican Party of India**
Name of Election : **ELECTION TO THE HOUSE OF THE PEOPLE (LOKSABHA) General Election to House of the People (Lok Sabha) - 2024**
*Name of Constituency: **23- (SC)TIRUPATI PARLIAMENTARY CONSTITUENCY**
I, **CH. PUNYAMURTHY**(Name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A)Pending Criminal cases

Sl. No.	Name of the Court	Case No.and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1)	Civil Judge (Junior Division), Pakala.	C.C.No. 111/2018,	Under Trail	Sec. 138 of Negotiable instrument Act, 1881
2)	2nd Additional Civil Judge (Junior Division), Tirupati	STC.No. 1625/2022	Under Trail	Sec. 138 R/W 142 of Negotiable instrument Act, 1881
3)	Vth Additional District Judge Tirupati.	CRLA No.119/ 2022	Appeal is pending	Sec. 138 of Negotiable instrument Act, 1881

(B) Details about cases of conviction for Criminal Offences

Sl. No.	Name of Court & date(s) of order(s)	Description of office(s) & punishment imposed	Maximum Punishment Imposed
1)	VIth Additional District Judicial Magistrate Junior Tirupati 04-08-2022	Cheque Bounce case Conviction for Period of one year and also to pay compensation Rs. 4,50,000/-	One Year

Sd/- CH. PUNYAMURTHY
23-(SC)TIRUPATI PARLIAMENTARY Constituency

కిలివేటి సంజీవయ్యకు రూ.400 కోట్లు ఎలా వచ్చాయి : నెలవల

ప్రజాశక్తి - ఓజిలి: సూళ్ళూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యకు రూ.400 కోట్లు ఎలా వచ్చాయని మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం విమర్శించారు. సంజీవయ్యకు ఇన్ని ఆస్తులు ఎలా వచ్చాయంటూ సూళ్లూరుపేట టిడిపి ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం ప్రశ్నించారు. బుధవారం ఆయన ఓజిలి మండలం బట్టకనుపూరు గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన మీడియాతో మాట్లాడారు. భట్లకనుపూరు గ్రామానికి చెందిన పారిశ్రామికవేత్త గున్నం రెడ్డి మధుసూదన్ రెడ్డిపై సంజీవయ్య వ్యక్తిగత విమర్శలు చేయడం దారుణమన్నారు. నువ్వు.. నీ ప్రభుత్వం చేయని సేవలను మధుసూదన్ రెడ్డితన సొంత నిధులతో విద్య, మంచినీటి సౌకర్యం, విద్యార్థులకు రవాణా వైద్యభివృద్ధికి కృషి చేస్తుంటే ఓర్వలేక వ్యక్తిగత విమర్శలు చేయడం తగదన్నారు. గృహనిర్మాణ శాఖలో డిఇగా ఉన్న నీకు 400-500 కోట్లు ఎలా వచ్చాయని ఆయన ప్రశ్నించారు. ఓజిలి మండలంలో మధుసూదన్ రెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలపై అభినందించి కృతజ్ఞత తెలపాల్సిందిపోయి ఎమ్మెల్యేగా ఉండి ఆయనపై వ్యక్తిగత విమర్శలు చేయడం తగదన్నారు. మండల టిడిపి అధ్యక్షులు విజయ కుమార్ నాయుడు, ఎద్దుల ధనంజయ రెడ్డి, కనుమూరు గోపాల్‌రెడ్డి, బచ్చల రవీందర్ రెడ్డి, కొండూరు సుబ్బారెడ్డి, కొండూరు ఈశ్వర్ రాజు, సురేష్ రాజు, మస్తాన్ రెడ్డి, ఎల్లు సుధాకర్ పాల్గొన్నారు.

వైసిపి విస్తృత ప్రచారం



ప్రజాశక్తి- వెదురుకుప్పం: గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మిని గెలిపించాలంటూ బుధవారం మండలంలోని చింతలగుంట హరిజనవాడ గ్రామంలో వైసిపి నాయకులు ముమ్మరంగా ఇంటింటి ప్రచారం చేశారు. జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి అయితేనే సంక్షేమ పథకాలు మళ్లీ యథాతథంగా కొనసాగుతాయని, ప్రస్తుతం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ఓటర్లకు వివరిస్తూ ప్రచారం చేశారు. ప్రచారంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి పేట ధనుంజయులు రెడ్డి, నాయకులు అనిల్ రెడ్డి, హరి, విజయశేఖర్ రెడ్డి, లోకనాథరెడ్డి, నరేంద్ర, విద్యాసాగర్, రాజేంద్ర, విజయ్, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇంటింటికీ టిడిపి ప్రచారం

ప్రజాశక్తి- వెదురుకుప్పం : కార్వేటినగరం మండలం గోపిశెట్టిపల్లి పంచాయతీ ఈదువారిపల్లిలో ఎన్నికల ప్రచారం నియోజకవర్గ పరిశీలకులు రవి ప్రకాష్, మండల అధ్యక్షులు చెంగలరాయ్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు కరపత్రాలను పంచిపెడుతూ టిడిపి మేనిఫెస్టో వివరించి తెలుగుదేశం అభ్యర్థిని గెలిపించాలని కోరారు. రాష్ట్ర రైతు కార్యనిర్వాహక కార్యదర్శి జనార్దన రాజు, జిల్లా అధ్యక్షులు నాగేశ్వర రాజు, తిరుమలనాథ్, దామోదరం, రవికుమార్, రవి యాదవ్, పళని రెడ్డి పాల్గొన్నారు.

ఐటిఐలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి - వేంపల్లె

2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి వేంపల్లెలోని కందుల ఓబుల్‌రెడ్డి చారిటీస్ ఐటిఐలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఐటిఐ ప్రిన్సిపల్ ప్రసాద్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఐటిఐలో ప్రవేశాలు ప్రారంభమయ్యాయని తెలిపారు. 10వ తరగతి పాస్, ఫెయిల్ అయిన విద్యార్థులు వివిధ కోర్సులలో చేరడానికి దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. కందుల ఓబుల్ రెడ్డి ఐటిఐలో ఎలక్ట్రిషన్, ఫిట్టర్, సివిల్, డీజిల్ మెకానిక్, వెల్డర్, ప్లంబర్ కోర్సులు ఉన్నాయన్నారు. దరఖాస్తులను జూన్ 10లోపు పంపాలన్నారు. వివరాలకు కళాశాల ప్రిన్సిపల్‌ను సంప్రదించాలని ఆయన సూచించారు.

రేకుల షెడ్డులో పోలింగ్ బూత్‌లా..?

టీడీపీ మహిళా నేత పులివర్తి సుధారెడ్డి

ప్రజాశక్తి - క్యాంపస్: ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సొంత పంచాయతీ తుమ్మలగుంటలో దొంగ ఓట్లు నమోదుకు అనువుగా రెండు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసుకున్నారని చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి ఆరోపించారు. బుధవారం పార్టీ నేతలతో కలిసి ఆమె పోలింగ్ బూత్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా సుధారెడ్డి మీడియాతో మాట్లాడారు. తుమ్మలగుంటలోని పోలింగ్ బూత్‌లు 210, 211లు ఎలాంటి సౌకర్యం, రక్షణ లేని రేకుల షెడ్‌లో ఏర్పాటు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. 210, 211 పోలింగ్ బూత్‌లో దొంగ ఓట్లు నమోదుకు ఆస్కారం లేకపోలేదన్నారు. 2019లో 4 పోలింగ్ బూతులు ఉండగా, ప్రస్తుతం వాటిని 7 చేశారన్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి కోరికతో సొంత పంచాయితీ తుమ్మలగుంటలో బూత్‌లు పెంచుకున్నారని ఆరోపించారు. రామానుజపల్లి, ఉప్పరపల్లి ఓటర్లను 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న తుమ్మలగుంటలోని 210, 211, 215 బూత్‌లోకి మార్చాడం దుర్మార్గమన్నారు. రిగ్గింగ్ కోసమే ఈ పనులకు పాల్పడుతున్నారని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదని అన్నారు. రామానుజపల్లి, ఉప్పరపల్లి ఓటర్లకు వారి గ్రామంలోనే అనుకూలంగా ప్రాథమిక పాఠశాలలో బూత్ ఉండేదని, ప్రస్తుతం నేషనల్ హైవే దాటుకుని దాదాపు 3 కిలోమీటర్ల రావాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. కొత్త పోలింగ్ బూత్‌లో పూర్తిగా రక్షణ లేదని వాపోయారు. యథావిధిగా బూత్‌లు ఉంచాలి.. లేని పక్షంలో ప్రహరీ నిర్మించి భద్రత పెంచాలని డిమాండ్ చేశారు. టీటీడీ చిత్తూరు పార్లమెంటు ఆర్గనైజింగ్ సెక్రటరీ దొడ్ల కరుణాకర్ రెడ్డి, బిరుదుల భాస్కర్ రెడ్డి, సెక్టార్ ఆఫీసర్ మురగయ్యకు ఫిర్యాదు చేశారు.

రబీలో తగ్గిన నూగు సాగు

ప్రజాశక్తి - చాపాడు

ఈ ఏడాది రబీ సీజన్‌లో నూగు సాగు తగ్గింది. మండల పరిధిలో వేసవి పంటగా సాగు చేసే నూగు పంట గణనీయంగా తగ్గింది. జనవరి రెండవ వారం నుంచి ఫిబ్రవరి వరకు నూగు పం టను సాగు చేపట్టేవారు. ఈ ఏడాది తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో పంట సాగు పూర్తిగా తగ్గింది. సాగు చేసిన పంట ప్రస్తుతం నూర్పిడి దశలో ఉంది. గతంలో మండల పరిధిలోని సిద్దారెడ్డిపల్లి, సోమాపురం, విశ్వనాథపురం, బద్రిపల్లి, చియ్యపాడు, సీతారామాపురం, అల్లాడు పల్లె, వెంగన్నగారి పల్లె, చెండ్లూరు, రేపల్లె గ్రామా ల పరిధిలో 500 ఎకరాలలో రైతులు పంటను సాగు చేసేవారు. ఈ ఏడాది గతంలో కంటే సాగు తగ్గిందని తెలుస్తోంది. కుందూ నదికి కూడా నీరు పూర్తిగా తగ్గింది. గతంలో కెసి కెనాల్‌కు మార్చి చివరి వరకు నీరు వస్తే నూగు పంట పండేదని రైతులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం రిజ ర్వాయర్ల లో నీరు లేకపోవడంతో పరిస్థితి అధ్వానంగా ఉంది. వేడి తీవ్రతతో పంటకు నీరు ఎక్కువగా అవసరం. నూగు పంట సాగుకు ఎకరా కు రూ.పదివేల లోపు మాత్రమే ఖర్చు అవుతుంది. నాలుగు నుంచి ఐదు బస్తాల వరకు దిగుబడి వస్తే వేసవిలో ఖర్చులు మిగులుతాయని రైతులు పేర్కొంటున్నారు. పంట నూర్పిడి చేస్తున్నారు. దిగుబడి తగ్గిందని రైతులు సూచిస్తున్నారు.



బద్రిపల్లె వద్ద సాగులో ఉన్న నూగు పంట

టిడిపి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

ప్రజాశక్తి - రామసముద్రం : మండలంలోని మాలేనత్తం, కుదురుచీమనపల్లి పంచాయతీలో మాజీ మండల అధ్యక్షులు నారాయణరెడ్డి ఆధ్వర్యంలో టిడిపి గెలుపుకోసం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి కంచుకోటకు పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్క కార్యకర్త ముందుండి పార్టీ గెలుపునకు కృషి చేయాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో మదనపల్లి టిడిపి ఎమ్మెల్యే ఉమ్మడి అభ్యర్థి షాజహాన్‌బాషా, రాజంపేట ఉమ్మడి ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిలను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో మదనపల్లి మాజీ టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్ , టిడిపి మాజీ సమన్వయకర్త బొమ్మనచెరువు శ్రీరాములు , ప్రశాంత్ రెడ్డి, రూపేష్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రాజంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయ కార్యదర్శి మురళి, మల్లికార్జున, మండల యువనాయకులు శ్రీను గౌడ్ , గొల్లపల్లి లోకేష్ మైనారిటీ నాయకులు అల్తాఫ్ భాషా, అశోక్ రమేష్, జావీద్. రమేష్ గౌడ్ జనసేన నాయకులు విశ్వ, మైనారిటీ నాయకులు ఇలియాస్ భాషా, కోవా కృష్ణమూర్తి మాజీ సర్పంచ్, గొల్లపల్లి యువ నాయకులు సలీం పాల్గొన్నారు.

టీడీపీలోకి వైసీపీ నాయకులు

ప్రజాశక్తి- పుత్తూరు టౌన్: నగరి రూరల్ మండలం ఎం.కొత్తూరులో ఎన్నికల ప్రచారం బుధవారం నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నగరి రూరల్ మండలం ధర్మాపురంకు చెందిన వైసీపీ 20 కుటుంబాలు తెలుగుదేశంలో చేరారు. వీరికి ఆయన పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. అలాగే నగరి మున్సిపాలిటీ ఇందిరా నగర్, ఆదం కాలనీకు చెందిన 20 మంది ముస్లిం యువత తెలుగుదేశం లో చేరారు. వీరికి భాను ప్రకాష్ టిడిపి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు.అదేవిధంగా నగరి రూరల్ మండలం ఎంఎన్ కండ్రిగలో ఎన్నికల ప్రచారంలో పాల్గొని సైకిల్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

ఓటు హక్కుపై ర్యాలీ

ప్రజాశక్తి- సోమల:

సోమవారం జరగనున్న అసెంబ్లీ, పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికలలో మహిళా సంఘాలలో ఓటు హక్కు కలిగిన ప్రతి మహిళ ఓటును సద్వినియోగం చేసుకోవాలని ఇరికిపెంట వీవో 2 సంఘమిత్ర వి.మౌనిక అన్నారు. బుధవారం ఇరికిపెంట పంచాయతీ లక్ష్మీపురం గ్రామంలోని మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఓటు హక్కుపై ర్యాలీ నిర్వహించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఓటు హక్కు కలిగిన ప్రతి మహిళ ప్రలోభాలకు లోను కాకుండా స్వచ్ఛందంగా పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

10న క్రీడాకారుల ఎంపిక

కడప :

ఈనెల 10న కడపలోని వైఎస్ రాజారెడ్డి ఏసిఏ స్టేడియంలో ఉన్న క్రికెట్ నెట్స్‌లో ఏపిఎల్ -2024 సీజన్-3 మ్యాచ్‌లలో పాల్గొనే క్రీడాకారుల ఎంపిక నిర్వహించనున్నామని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసిఏ) కార్యదర్శి గోపీనాథ్ రెడ్డి, ఏసిఏ సౌత్ జోన్ కన్వీనర్ ఏ. రెడ్డి ప్రసాద్ తెలిపారు. ఎంపికల్లో కడప, కర్నూలు, చిత్తూరు, అనంతపురం, నెల్లూరు ఈ ఐదు జిల్లాలకు సంబంధించిన క్రీడాకారులు పాల్గొననున్నట్లు వారు పేర్కొన్నారు. ఈనెల 10 న ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు, మధ్యాహ్నం 2 :30 గంటల నుండి సాయంత్రం 6:30 గంటల వరకు రెండు సెషన్లు ఎంపికలు నిర్వహిస్తారన్నారు. పై తెలిపిన ఐదు జిల్లాలకు సంబంధించిన క్రికెట్ క్రీడాకారులు http://15.206.63.242/ACA/ APLPlayer Registration లింకులో తమ పేర్లతో పాటు పూర్తి వివరాలను ఈనెల 9న సాయంత్రం ఐదు గంటల లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పేర్కొన్నారు.

'అన్నమాచార్య'లో ఫేర్‌వెల్‌డే

చింతకొమ్మదిన్నె:

స్థానిక కడప రాయచోటి రింగ్ రోడ్డులోని అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ఫేర్ వెల్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ యువత చేతుల్లోనే భవిష్యత్తు ఉంటుందని, ఎవరైతే క్రమశిక్షణతో ఉండి పెద్దల పట్ల గౌరవం, సమాజం పట్ల అంకితభావం కలిగి ఉంటారో వారి అనుకున్న లక్ష్యాలను, గమ్యాలను చేరుకుంటారని పేర్కొన్నారు. సెల్ఫ్ కాన్ఫిడెన్స్ ఎంత ముఖ్యమో సెల్ఫ్ డిసిప్లిన్ అంతే ముఖ్యమనారు. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులు పరిశోధన వైపు దృష్టి పెట్టి ఆ దిశగా రాణించాలన్నారు, విద్యార్థులు ఉద్యోగం చేయడంతో పాటు ఉద్యోగాలను సృష్టించే స్థాయికి ఎదగాలన్నారు. కార్యక్రమంలో అన్ని విభాగాధిపతులు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

అకాల వర్షం... అపార నష్టం

ప్రజాశక్తి- గంగవరం

మండలంలోని పడమటి పంచాయతీలైన కీలపల్లి, బాలేపల్లి, గంగ్రాజుపల్లి, ఊగిని, గుండిగళ్ళు గ్రామాలలో మంగళవారం రాత్రి కురిసిన గాలివానకు టమోటా, చిక్కుడు, మొక్కజొన్న పంటలు పూర్తిగా నేలమట్టమై నష్టపోయామని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. అప్పులు చేసిన పండించిన పంటలు వర్షం కారణంగా నష్టపోవడంతో రైతుల దిక్కుతోచని పరిస్థితి నెలకొంది. గత సంవత్సరంలో టమోటా ధరలు కిలో రూ.150లు పలకడంతో ఈ ఏడాది కూడా అదే విధంగా ధరలు ఉంటాయని ఆశతో వందల ఎకరాల్లో టమోటా పంట సాగు చేయడం జరిగింది. అయితే ప్రస్తుతం టమోటా కిలో ధర కేవలం రూ.10లకు పడిపోవడంతో అసలే నష్టాలలో ఉన్న రైతులకు ఈ అకాల వర్షం కారణంగా చేతికొచ్చిన పంట కూడా నేలపాలైంది. రైతు ఈశ్వరయ్య మాట్లాడుతూ తాను నాలుగు ఎకరాలలో టమోటా పంట సాగు చేశామని, ఎకరాకు లక్ష రూపాయలు చొప్పున ఇప్పటికీ నాలుగు లక్షలు ఖర్చయిందని, ప్రస్తుతం కోత దశలో ఉన్న పంట పూర్తిగా పడిపోయి పండు మాగిన టమోటాలు నేలపాలయ్యాయని వాపోయాడు. రైతు లోకేష్ మాట్లాడుతూ తాను ఒకటిన్నర ఎకరా చిక్కుడు పంట చేశానని ప్రస్తుతం కిలో మార్కెట్ ధర రూ.60ల దాకా ఉందని ఆశతో ఎదురుచూస్తున్న సమయంలో వర్షం కారణంగా పంట నెలకొరిగి కాయలు పురుగు పట్టి పనికిరాకుండా పోయిందని తెలిపాడు. పాడి రైతులు మాట్లాడుతూ పశువులకు పశుగ్రాసంగా వేసుకున్న మొక్కజొన్న కూడా పూర్తిగా పడిపోయిందని తెలిపారు.

వర్షం కారణంగా పాడైన టమోటా పంటను చూపుతున్న రైతు ఈశ్వర్ - నేలకొరిగిన చిక్కుడు పంటను చూపుతున్న రైతు లోకేష్

నగదు పంపిణీ పై చర్యలు తీసుకోవాలి

కాంగ్రెస్ అభ్యర్థి టిక్కీ రాయల్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: చిత్తూరులో జోరుగా ఓటుకు నోటు నగదు పంపిణీ జరుగుతున్నా పోలీసులు, ఎలక్షన్ కమిషన్, కలెక్టర్ ఎటువంటి చర్యలు తీసుకోలేదని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి టిక్కీ రాయల్ అన్నారు. బుధవారం నగరంలోని మూడవ గేట్, చెన్నాయకంపల్లి, బండపల్లి, కంద్రిగ, కనీకాపురం, నరిగపల్లి, గంగాసాగరం, శ్రీలంక కాలనీల్లో టిక్కీ రాయల్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో జోరుగా నగదు పంపిణీ జరుగుతోందని, దీనిపై కలెక్టర్, ఆర్ఓ, పోలీసులు చర్యలు తీసుకోవడం లేదని వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలు కూడా డబ్బు తీసుకుని వారి భవిష్యత్తును అమ్ముకుంటున్నారని, నిజాయితీగా వేసే ఓటును మీ జీవితాలను అంధకారం నుంచి వెలుగులోకి తెస్తుందని హితవు పలికారు. డబ్బును చూసి కాకుండా అభివృద్ధి, నీతినిజాయితీని చూసి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో నరేష్, చందు రాణి, ఉదయ్ కుమార్, మధు కుమార్, సుమంత్, ఇజాక్ బాబు, సురేష్, లోకేష్, ఇక్బాల్ బాష, షణ్ముగం, ప్రవీణ్, విజయ గౌరి పాల్గొన్నారు.

పవర్ లూమ్స్‌కు

200 యూనిట్ల వరకు కరెంటు ఉచితం

నగరి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రాకేష్ రెడ్డి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పవర్ లూమ్స్‌కు 200 యూనిట్ల వరకు కరెంటు ఉచితంగా ఇస్తామని నగరి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రాకేష్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆయన అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా నగరి నియోజవర్గం నగరి మండలం మాంగాడు, నగరి మున్సిపాలిటీలో రాజీవ్ నగర్, నత్తం, కీలపట్టు, ఏకాంబరకుప్పం ప్రాంతాలలో ఇండియా కూటమి ఉమ్మడి అభ్యర్థి రాకేష్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాలలో ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పథకాలు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పవర్ లూమ్స్‌కు 200 యూనిట్ల వరకు కరెంటు ఉచితంగా ఇస్తుందని, అలాగే ఏకాంబర కుప్పం రైల్వే స్టేషన్ గేటు వద్ద అండర్ బ్రిడ్జ్ నిర్మిస్తామని చెప్పారు. రాబోయే అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీ గెలిపించాలని ప్రజలను కోరారు. పీసీసీ జనరల్ సెక్రెటరీ ఆర్.బాబు, పీసీసీ సభ్యులు నటరాజ మొదలియార్, డీసీసీ జనరల్ సెక్రెటరీ దేసయ్య, చిరంజీవి రెడ్డి, రూరల్ బ్యాంక్ మాజీ చైర్మన్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే పుత్తూరు పట్టణంలోని కనుమమిట్ట, ఇందిరానగర్, కృష్ణానగర్, సాయిబాబా ఆలయం సమీపంలో ఇండియా కూటమి ఉమ్మడి అభ్యర్థి రాకేష్ రెడ్డి, సిపిఎం నాయకులు ఆర్. వెంకటేష్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

డిగ్రీ ఫలితాల్లో సీఆర్ రెడ్డి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన డిగ్రీ ఐదవ సెమిస్టర్ ఫలితాల్లో తొట్టంబేడు మండలంలో ఉన్న డాక్టర్ సిఆర్.రెడ్డి డిగ్రీ కళాశాల విద్యార్థులు సత్తాచాటారు. బీకాం కంప్యూటర్స్‌లో హిమశ్రీ 8.41 పాయింట్లు, మంజు 8.12, శైలజ 8.03 పాయింట్లు సాధించి కళాశాలకు పేరు తీసుకువచ్చారు. అదేవిధంగా బీఏ లో గణేష్ 8.44 పాయింట్లు, శ్రీధర్ రెడ్డి 8.13, పావని 8.9, బీబీఏలో సుమంత్ 8.17 పాయింట్లు సాధించి సత్తా చాటారు. వీరిని కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ సి.రాజగోపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ యశోద అభినందించారు. తమ కళాశాలలో విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించటం ద్వారానే ఎలాంటి ఫలితాలు వస్తున్నాయనీ, ఇంటర్ పూర్తైన విద్యార్థులకు సీఆర్ రెడ్డి కళాశాలలో అడ్మిషన్లు ఓపెన్ గా ఉన్నాయని తెలిపారు.

పాలిసెట్-2024 ఫలితాలలో జిల్లాస్థాయి ప్రథమ ర్యాంకుతో

'విశ్వం' సంచలన విజయం

ప్రజాశక్తి - క్యాంపస్: తిరుపతి వరదరజనగర్‌లోని విశ్వం విద్యాసంస్థలలో2024వ సంవత్సరం పాలిటెక్నిక్ ఎంట్రెన్స్‌కు శిక్షణ పొందిన విద్యార్థులు 100శాతం అర్హత సాధించడంతో పాటు జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంకులను సొంతం చేసుకుని విశ్వం విద్యాసంస్థలకు తిరుగులేదని నిరూపించారు. కే.సాహిత్ 118/120 మార్కులతో జిల్లా స్థాయి ప్రథమ ర్యాంకు సాధించి విజయకేతనం ఎగురవేశారు. సి.తన్మయి, కే.నిత్యశ్రీ కల్యాణి, ఎం.విగ్నేశ్‌లు 106పై గా మార్కులు, లక్ష్మి శ్రీవర్ధన్105 మార్కులను సాధించి జిల్లాస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులను సాధించారు. వీరితో పాటు సంతోష్, హేమశ్రీ, గీతిక, గురు విక్రమ్, ధర్షిత ప్రియ, సాయిశ్వేత, నిఖిలేశ్వర్, నవదీప్, మోహిత్‌లు జిల్లా స్థాయిలో ఉత్తమ ర్యాంకులను సాధించారు, విద్యా సంస్థల అధినేత, కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ యన్.విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ పోటీ పరీక్ష ఏదైనా విశ్వం విద్యార్థులకు రాష్ట్ర స్థాయి మొదటి ర్యాంకు సాధించడం ఆనవాయితీగా మారిందని తెలిపారు. గత 34 సంవత్సరాలుగా సంచలన ఫలితాలు సాధించి రికార్డులు తిరిగి రాయడం తమ విద్యార్థుల ఫలితాలతో సాధ్యమవుతుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్ యన్.విశ్వచందన్ రెడ్డి, కరస్పాండెంట్ తులసి విశ్వనాథరెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థుల్ని అభినందించారు.

శివయ్య సేవలో నిర్మాత గౌరీకృష్ణ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

ప్రముఖ టాలీవుడ్ సినీ నిర్మాత గౌరీ కృష్ణ బుధవారం కుటుంబ సమేతంగా శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి విచ్చేశారు. వీరికి ఆలయ అధికారులు సాంప్రదాయ స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేశారు. స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేద పండితులు ఆశీర్వచనాలు పలికి ముక్కంటి తీర్థప్రసాదాలు, జ్ఞాపకాలు అందజేశారు. గౌరీకృష్ణ మనఊరు, పొలిమేర-2 చిత్రాలకు నిర్మాతగా వ్యవహరించారు.

శ్రీవారి సేవకు కరుణాకర్ రెడ్డి తగడు

ఎన్డీఏ కూటమి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: శ్రీవేంకటేశ్వర స్వామి సేవకు టిటిడి ఛైర్మన్ కరుణాకర్ రెడ్డి తగడని తెలుగుదేశం... బిజేపి బలపరుస్తున్న జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు అన్నారు. దౌర్జన్యాలు, కబ్జాలు, గంజాయి అమ్మకాలతో భూమున కరుణాకర్ రెడ్డి కోట్ల రూపాయలు సంపాదించాడని ఆయన ఆరోపించారు. బుధవారం ఉదయం ఇందిరా ప్రియదర్శిని కూరగాయల మార్కెట్‌లో ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు ప్రచారం నిర్వహించారు. అన్నారెడ్డి యువరాజ్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు మబ్బు దేవనారాయణ రెడ్డిల ఆధ్వర్యంలో ప్రచారం జరిగింది. మార్కెట్ వ్యాపారులు ఆరణి శ్రీనివాసులకు ఘనస్వాగం పలికారు. జనసేన ఎన్నికల గుర్తైన గాజు గ్లాసుపై ఓటేసి గెలిపించాలని శ్రీనివాసులు కోరారు. కూరగాయలను స్వయంగా ఆరణి శ్రీనివాసులు తూకం వేసి కొనుగోలుదారులకు కూరగాయలు అమ్మారు. ఈసందర్భంగా ఆరణి మాట్లాడుతూ వ్యవసాయ కుటుంబు నుంచి వచ్చిన తాను కూరగాయలు అమ్మినట్లు చెప్పారు. కూరగాయలు అమ్మడం తప్పైనట్లు భూమన కరుణాకర్ రెడ్డి ఆరోపించడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. కాంట్రాక్టర్‌గా న్యాయబద్ధంగా సంపాదించినట్లు ఆయన తెలిపారు. సెటల్మెంట్స్ కబ్జాలు, గంజాయి అమ్మకాలతో కోట్ల రూపాయలు సంపాదించాడని ఆయన ఆరోపించారు. ఇందిరా ప్రియదర్శిని కూరగాయల మార్కెట్‌లో తాగునీటి సమస్యను ప్రభుత్వం వచ్చిన రెండునెలల్లో పరిష్కరిస్తామని ఆయన చెప్పారు. వ్యాపారస్థుల కోసం షెడ్స్ కట్టించనున్నట్లు ఆయన తెలిపారు. గేట్ రేటును వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంచేశారని ప్రభుత్వ ధరనే తాము అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని ఆరణి శ్రీనివాసులు చెప్పారు. టిడిపి నాయకులు పులిగోరు మురళీకృష్ణా రెడ్డి, నాయుడమ్మ, బిజేపి నాయకులు భానుప్రకాష్ రెడ్డి, జనసేన నాయకులు లక్ష్మీపతి రాయుల్, మాధవరం, అన్నారెడ్డి క్రిష్ణారెడ్డి, జానికి రామ్‌రెడ్డి, బిఎస్ బాలాజీ, ప్రకాష్, సాంబ, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.